News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in


సంపుటి : 05 | సంచిక :224 | ఖమ్మం | శుక్రవారం, సెప్టెంబర్ 18, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## సెమీకండక్టర్ గ్లోబల్ హబ్‌గా భారత్

- ఆవిష్కరణలు, పెట్టుబడులకు కొత్త అవకాశాలు
- వేగంగా పెరుగుతున్న మౌలిక వసతులతో లాజిస్టిక్స్, తయారీ రంగాలకు కొత్త బలంగా మారింది
- భారత్‌లో తయారవుతున్న చిప్‌లు దేశంతో పాటు ప్రపంచ మార్కెట్లకు చేరుతున్నాయి



## దేశ అభివృద్ధి అజెండాలో జాతీయ భద్రత చాలా కీలకం

- ఉగ్రవాదం విషయంలో భారత్ ఇక కేవలం ఖండనలకే పరిమితం కాదు- దీటుగా బదులిస్తోంది
- దేశ భద్రత, సరిహద్దు సవాళ్ల విషయంలో కీలక వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించి ఇకపై భారత్ కేవలం దౌత్యపరమైన ఖండనలకే పరిమితం కాదని వెల్లడి
- దేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన మోదీ నాయకత్వం నిజంగా చరిత్రాత్మకం

## పోరాట స్ఫూర్తితో
# ఆధునిక తెలంగాణ



- ప్రపంచం గర్వించే రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందాం
- అమరుల త్యాగాలతో రాష్ట్రాన్ని సాధించుకున్నాం
- ఆ చరిత్ర, ఉద్యమాల ఫలాలు ప్రజల్లో కనిపించాలి
- రైతుకు భరోసా ఉండాలి.. మహిళలు ఆర్థికంగా ఎదగాలి
- పేద బిడ్డకు మంచి చదువు, మంచి వైద్యం అందాలి
- యువతకు ప్రపంచంతో పోటీ పడే అవకాశాలు రావాలి
- నిజాం పాలనలో పలు రంగాల్లో హైదరాబాద్ పురోగతి
- ప్రజా పాలన దినోత్సవాల్లో ముఖ్యమంత్రి ప్రసంగం



హైదరాబాద్

అభివృద్ధి, సంక్షేమంతోపాటు ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం ప్రజా పాలనకు పునాదులని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 'సెప్టెంబర్ 17 మనకు గతాన్ని మాత్రమే గుర్తు చేసే రోజు కాదు. మన బాధ్యతను కూడా గుర్తు చేసే రోజు. నిజాం రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రక ఘట్టం. సకల జనుల ఉద్యమం, ఎన్నో పోరాటాలు, అమరుల త్యాగాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. ఇప్పుడు ఆ చరిత్ర, ఆ ఉద్యమాల ఫలాలు ప్రజల జీవితాల్లో కనిపించాలి. రైతుకు భరోసా ఉండాలి. మహిళలు ఆర్థికంగా ఎదగాలి. అట్టడుగు వర్గాలకు న్యాయం జరగాలి. పేద బిడ్డకు మంచి చదువు, మంచి వైద్యం అందాలి. యువతకు ప్రపంచంతో పోటీ పడే అవకాశాలు రావాలి. అభివృద్ధి రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికీ చేరాలి. చరిత్రను మరిచిపోం. చరిత్ర దగ్గరే ఆగిపోం. ఆ పోరాట స్ఫూర్తితో ఆధునిక తెలంగాణను నిర్మించుకుందాం. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల భాగస్వామ్యంతో... తెలంగాణను ప్రపంచం గర్వించే రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందాం'అని అన్నారు. నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్‌లో గురువారం జరిగిన ప్రజా పాలన దినోత్సవాల్లో ముఖ్యమంత్రి మువ్వన్నెల జెండా ఎగురవేశారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులందరికీ ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తరతరాల అణిచివేత, దోపిడీ, భూస్వామ్య, పెత్తందారీ విధానాలపై ధిక్కార - మిగతా 3లో

## 140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతకు కట్టుబడి ఉన్నాం

- అమెరికా ఆంక్షల బిల్లు ఆమోదంపై భారత్
- రష్యాపై ఆంక్షల బిల్లుకు ఆమోదంపై స్పందించిన భారత్
- ఆ బిల్లు గురించి తమకు అవగాహన ఉందన్న కేంద్ర విదేశాంగ శాఖ




## నాటి అసంఖ్యాక సవాళ్లకు
# హైదరాబాద్ చరిత్ర ప్రతిబింబం

- ఇదో రాజనీతిజ్ఞత, ధైర్యం, త్యాగాల గాథ
- దేశ స్వాతంత్ర్యోద్యమంలో ఓ కీలక ఘట్టానికి ముగింపు
- ప్రజా ఉద్యమంలో విద్యార్థులు, మేధావులు, సామాన్య పౌరుల భాగస్వామ్యం
- జాతీయ సమగ్రతకు బాటలు వేయాల్సిన ఆవశ్యకతను ఈ ఘట్టం గుర్తుచేస్తుంది
- హైదరాబాద్ విమోచన దినోత్సవంలో ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్




హైదరాబాద్

విభిన్న రాజకీయ పరిస్థితుల నడుమ ఎన్నో సంఘర్షణలకు గురైన ప్రజలను ఏకతాటీ పైకి తేవడంలో ఒక నవ స్వతంత్ర దేశం ఎదుర్కొన్న అసంఖ్యాక సవాళ్లను హైదరాబాద్ చరిత్ర ప్రతిబింబిస్తుందని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చెప్పారు. ఈ పరిణామాలను రాజనీతిజ్ఞత, ధైర్యం, త్యాగాల గాథగా ఆయన అభివర్ణించారు. ప్రతి పౌరుడికీ సమాన స్థాయినిచ్చే రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య సౌధం నిర్మించే దిశగా నిరంతర, బృహత్తర ప్రక్రియ కొనసాగిందని అన్నారు. హైదరాబాద్ విమోచన నేపథ్యంలో సాగిన ప్రజా ఉద్యమాన్ని ఆయన కొనియాడారు. ఆనాడు విద్యార్థులు, మేధావులు, - మిగతా 3లో

## అటు కరవు, ఇటు వరదలు



- ఇంకిపోతున్న భూగర్భజలాలు
- ప్రపంచానికి నీటి గండం: డబ్ల్యూఎంఓ హెచ్చరిక
- భూమిపైన అన్ని ప్రధాన గ్లేసియర్స్ వేగంగా మంచును కోల్పోతున్నాయి
- ఐక్యరాజ్యసమితి డబ్ల్యూఎంఓ ఆందోళన
- కూడా అడుగంటిపోతున్నాయని స్పష్టం
- ఆసియా, ఆఫ్రికాల్లోనే పెను విపత్తులు సంభవిస్తున్నాయని హెచ్చరిక!

# డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా

పట్టభద్రుల ఎన్నికల కోసం గతంలో ఓటున్న వారు కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి



- గ్రాడ్యుయేట్స్ ఓట్ల నమోదు కోసం ఈనెల 20న ఈసీ పబ్లిక్ నోటీసు
- నవంబర్ 6 వరకు పట్టభద్రుల ఓటరు దరఖాస్తుల స్వీకరణ
- గత జాబితాలో ఓటున్న పట్టభద్రులు కూడా మళ్లీ కొత్తగా ఫారం 8 సమర్పించాల్సిందే

హైదరాబాద్

రాష్ట్రంలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలకు ఈసీ కసరత్తు చేపట్టింది. మహబూబ్‌నగర్–హైదరాబాద్–రంగారెడ్డితో పాటు వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూలు ప్రకటించింది. ఎమ్మెల్సీలు వాణీదేవి, తీన్మార్ మల్లన్న పదవీకాలం మార్చితో ముగియనుండటంతో ఆ స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు కొత్తగా ఓటర్ల జాబితా తయారు చేయనున్నారు. ఈనెల 28న పట్టభద్రుల ఓట్ల నమోదు కోసం ఎన్నికల కమిషన్ పబ్లిక్ నోటీసు ఇవ్వనుంది. నవంబరు 6 వరకు ఓటు నమోదు కోసం పట్టభద్రుల నుంచి ఫారం 8 దరఖాస్తులు స్వీకరిస్తారు. నవంబరు 25న రెండు నియోజకవర్గాల్లో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తారు. నవంబరు 25 నుంచి డిసెంబరు 10 వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లను స్వీకరిస్తారు. డిసెంబరు 30న పట్టభద్రుల ఓటర్ల తుది జాబితాను ఈసీ ప్రకటించనుంది. గత జాబితాలో ఓటున్న పట్టభద్రులు కూడా మళ్లీ కొత్తగా ఫారం 8 సమర్పించాల్సిందేనని ఎన్నికల కమిషన్ స్పష్టం - మిగతా 3లో

## మంత్రి పదవి కంటే పీసీసీ పదవే పెద్దది

- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- తనను ఎవరూ మంత్రి పదవి తీసుకోమని ఎవరూ అడగలేదు
- 'వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా నలుగురిని నియమిస్తాం
- ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ, జనరల్ కేటగిరీలకే ప్రాధాన్యత
- తెలంగాణ ఇంచార్జ్ ఎవరినేది అధిష్టానం నిర్ణయం



# పోరాట స్ఫూర్తితో ఆధునిక తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి

స్వరం వినిపించిన నేల తెలంగాణ అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడిన యోధులకు పుట్టినిల్లు తెలంగాణ అని గుర్తుచేశారు. అస్తిత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఈ నేల ఎప్పటికప్పుడు ప్రజా చైతన్యాన్ని రగిలించిందన్నారు. సమ్మక్క--సారలమ్మల పోరాటం నుంచి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, అలాగే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వరకు అన్యాయాన్ని ఎదిరించడం ఈ గడ్డ స్వభావం అని కితాబిచ్చారు. ఆ సుదీర్ఘ పోరాట చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానం ఉందన్నారు.

### నిజాం పాలనలో పురోగతి..

'భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది. కానీ అప్పటి హైదరాబాద్ రాష్ట్రం నిజాం పాలనలోనే కొనసాగింది. నిజాం పాలనలో హైదరాబాద్ పారిశ్రామిక, వ్యవసాయ, విద్య, వైద్య రంగాల్లో పురోగతి సాధించింది. నిజాం పాలనలో హైదరాబాద్ ప్రపంచస్థాయి గుర్తింపును అందుకుంది. అదే సమయంలో గ్రామీణ తెలంగాణలో భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరి, అణిచివేత తీవ్రంగా ఉండేది. చివరి దశలో రజాకార్ల దౌర్జన్యాలు ప్రజలను కల్లోలపరిచాయి. భారతదేశంలో అంతర్భాగం కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలపడింది. రావి నారాయణరెడ్డి, భీంరెడ్డి నరసింహారెడ్డి, అనభేరి ప్రభాకర్‌రావు, చాకలి ఐలమ్మ, ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం వంటి ఎందరో యోధులు పోరాటాలకు నాయకత్వం వహించారు. హైదరాబాద్ ప్రజల ఆకాంక్షలు, ఉద్యమాలు, పోరాటాల నేపథ్యంలో ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో ఆపరేషన్ పోలో సైనిక చర్య చేపట్టారు. ఏడో నిజాం భారత ప్రభుత్వానికి లొంగిపోయారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాజ్యం అధికారికంగా భారతదేశంలో అంతర్భాగమైంది. అది నిజాం పాలకుల అధికారం ముగిసిన రోజు మాత్రమే కాదు. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రక సందర్భం. అందుకే సెప్టెంబర్ 17ను మనం 'ప్రజా పాలన దినోత్సవం'గా జరుపుకుంటున్నాం'అని రేవంత్ రెడ్డి వివరించారు.

### వరంగల్‌లో టిమ్స్ ఆసుపత్రి..

ఆరోగ్య రంగానికీ అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. 'అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తాం. వరంగల్‌లో 2,000 పడకలతో టిమ్స్ ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొస్తాం. రూ.38,595 కోట్లతో 122.9 కిలోమీటర్ల మెట్రో రెండో దశ విస్తరణకు ప్రతిపాదనలు పంపించాం. ఆదిలాబాద్, మామునూరు విమానాశ్రయాలకు అనుమతులు సాధించాం. హైదరాబాద్ ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించాలనే లక్ష్యంతో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు ప్రారంభించాం. 55 కిలోమీటర్ల పరిధిలో మూసీని పునరుజ్జీవింపజేస్తాం'అని తెలిపారు.





### రహదారులు అభివృద్ధికి సూచిక..

డిసెంబర్‌లో నిర్వహించే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026 సందర్భంగా ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరిస్తామని సీఎం తెలిపారు. 'ఫ్యూచర్ సిటీలో టీసీఎస్ రూ.70 వేల కోట్లతో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ నిర్మించేందుకు ముందుకు వచ్చింది. రూ.లక్ష కోట్ల పెట్టుబడితో అమెజాన్ ఇప్పటికే డేటా సెంటర్ నిర్మాణం చేపట్టింది. రీజినల్ రింగ్ రోడ్డు, గ్రీన్‌ఫీల్డ్ హైవేలు, డ్రైపోర్టులు, హైదరాబాద్--నాగపూర్, హైదరాబాద్--బెంగళూరు, హైదరాబాద్--విజయవాడ పారిశ్రామిక కారిడార్లు తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చనున్నాయి. ఆర్‌అండ్‌బీ పరిధిలో రూ.13 వేల కోట్లతో, పంచాయతీరాజ్ పరిధిలో రూ.6,294 కోట్లతో రహదారి పనులు చేపడుతున్నాం'అని సీఎం వివరించారు.

### సీఎం ఇంకా ఏమన్నారంటే...

తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ సగర్వంగా జీవించాలి. ఒకోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. మహిళా మార్టులు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులతో మహిళల ఆదాయం పెంచుతున్నాం. మహిళను కేవలం లబ్ధిదారుగా కాకుండా.. ఆర్థిక వ్యవస్థలో భాగస్వామిగా నిలబెట్టాలన్నదే మా లక్ష్యం.

కుల, మత భేదాలు లేకుండా పిల్లలందరికీ నాణ్యమైన విద్య అందాలనే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తున్నాం. ప్రతి రైతు కుటుంబం సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో రూ.2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేశాం. రూ.20,616 కోట్లు విడుదల చేసి 25.35 లక్షల రైతు కుటుంబాలను అప్పుల ఊబి నుంచి బయటపడేశాం. 32 నెలల్లో వ్యవసాయం, రైతు సంక్షేమానికి దాదాపు రూ.1.72 లక్షల కోట్లు ఖర్చు చేశాం.

ఇందిరమ్మ ఇళ్ల తొలి దశలో రూ.22,500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇళ్లు మంజూరు చేశాం. ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు కేటాయించాం. రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లు మంజూరు చేశాం. హైదరాబాద్లో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇందిరమ్మ టవర్ల నిర్మాణాన్ని ప్రారంభించాం. ప్రజల ఆరోగ్యంతో ఆడుకునే ఆహార కల్తీని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని సీఎం తేల్చిచెప్పారు. అందుకే టీజీ సేఫ్ ఏర్పాటు చేసి కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు.

# నాటి అసంఖ్యాక సవాళ్లకు హైదరాబాద్ చరిత్ర ప్రతిబింబం

-మొదటిపేజీ తరువాయి

రచయితలు, సామాజిక, రాజకీయ కార్యకర్తలు, రైతులు సహా సామాన్య పౌరులు కూడా ఈ పోరాటంలో భాగస్వాములయ్యారని గుర్తు చేశారు. ఈ క్రమంలో అనేకమంది కఠిన కారాగార వాసం, హింస, అంతులేని వ్యక్తిగత కష్టనష్టాలకు గురయ్యారని తెలిపారు. రామ్‌జీ గోండ్, తుర్రేబాజ్ ఖాన్, కొమురం భీమ్ వంటి దేశభక్తులకు ఈ సందర్భంగా ఆయన నివాళులర్పించారు. గురువారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన 79వ హైదరాబాద్ విమోచన దినోత్సవంలో రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

### ఏకీకృత సమైక్య భారత్‌కు పటేల్ పునాది

'స్వతంత్ర భారత చరిత్రలో ఓ కీలక ఘట్టానికి హైదరాబాద్ సంస్థాన విమోచనం ముగింపు పలికింది. జాతీయ సమగ్రత, సార్వజనీనతకు బాటలు వేయాల్సిన ఆవశ్యకతను ఈ ఘట్టం మనకు గుర్తుచేస్తుంది. ఈ సంస్థాన విమోచనం ద్వారా బలమైన, ఏకీకృత సమైక్య భారత దేశానికి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దృఢమైన పునాది వేశారు. దేశ ఐక్యత కోసం పౌరులందరూ ఒకే రీతిలో ఉండాల్సిన అవసరం లేదు. భిన్న భాషలు, విభిన్న సంప్రదాయాలు, విశ్వాసాలు గలవారై ఉండవచ్చు. అదేవిధంగా భిన్న రాజకీయ అభిప్రాయాల గలవారూ ఉండొచ్చు. అంతిమంగా రాజ్యాంగం, సార్వభౌమాధికారం ప్రజలకే చెందుతాయన్న వాస్తవమే వారిని ఏకతాటిపై నిలుపుతుంది. నేటి వేడుక ఒక చారిత్రక తేదీ సంస్మరణకు మాత్రమే పరిమితం కాబోదు. ఇది భారత ప్రగతి ప్రస్థానాన్ని, దేశ సమైక్యతను సమున్నతంగా నిలిపే విలువలను గుర్తుచేసే సందర్భం.

### కేంద్ర బలగాల కీలక పాత్ర

1947--1948 మధ్యకాలంలో దేశ నిర్మాణంలో కేంద్ర బలగాలు ఎంతో కృషి చేశాయి. నక్సల్ రహిత భారత్, ప్రతి రాష్ట్రం ప్రశాంతంగా శాంతి భద్రతల సమస్యలు లేకుండా ఉండాలన్నది ప్రధాని మోదీ లక్ష్యం.. విజన్. ఇందులో భాగంగా నక్సలిజం నిర్మూలనలో కూడా ఈ బలగాలు ఎంతో కీలక పాత్ర పోషించాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో, పర్యవేక్షణలో వామపక్ష తీవ్రవాదమైన నక్సలిజం దేశంలో అంతమైంది. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలిజం పూర్తిగా కనుమరుగైన తర్వాత ఎంతో అభివృద్ధి జరుగుతోంది. రాష్ట్రంలోని యువతకు ఎన్నో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ కీలక పాత్ర పోషించారు. తర్వాత సంస్థానాల ఏకీకరణకు పటేల్ ఎనలేని కృషి చేశారు. తదుపరి తరంలో నేడు 'వికసిత భారత్--2047'దిశగా ప్రస్థానానికి ప్రధాని మోదీ సమర్థ సారథ్యం వహిస్తున్నారు..'అని ఉప రాష్ట్రపతి చెప్పారు.




### హైదరాబాద్‌కు, జోద్‌పూర్‌కు మధ్య అనుబంధం: షెకావత్

కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ మాట్లాడుతూ.. 'ఇది కేవలం స్వాతంత్ర్య దినోత్సవం కాదు..సంకల్ప దినోత్సవం. జాతీయ ఏకతా దినం. హైదరాబాద్ విమోచన దినోత్సవం నుంచి ప్రేరణ పొంది సంకల్పబద్ధంగా ముందుకు సాగి, దేశం వికసిత్ భారత్ వైపు సాగేందుకు సంకల్పం ఉపకరిస్తుంది. దేశంలో అంతే ముఖ్యమైన పరివర్తన ఇప్పుడు మోదీ నేతృత్వంలో సాగుతోంది. సర్దార్ పటేల్ సాహసోపేత 'ఆపరేషన్ పోలో'అన్యాయంపై న్యాయం సాధించిన విజయం. ఇందులో నా స్వస్థలం జోద్‌పూర్‌కు చెందిన సైనిక యోధులు, మా పూర్వీకులు, కుటుంబీకులు కూడా పాల్గొనడం నాకెంతో గర్వకారణం. ఆ విధంగా హైదరాబాద్‌కు జోద్‌పూర్‌కు మధ్య విడదీయరాని బంధం ఉంది. నేను ఇక్కడికి జోద్‌పూర్ ప్రతినిధిగా వచ్చా..'అని షెకావత్ అన్నారు.

### వికసిత్ భారత్ దిశగా పునరంకితం కావాలి: గవర్నర్

గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగిస్తూ..జాతీయ చరిత్రలో హైదరాబాద్ విమోచన అత్యంత విశిష్టమైన, చారిత్రాత్మక దినమని చెప్పారు. నాటి పోరాటాలు, పూర్వీకులు పడిన కష్టనష్టాలు, బలిదానాలను నేటి యువత అర్థం చేసుకుని.. ఆ అనుభవాలు, వీరసైనికుల పోరాటం, త్యాగాల పునాదిగా వికసిత్ తెలంగాణ తద్వారా వికసిత్ భారత్ సాధన దిశగా పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

### వాళ్లెందుకు పోరాడాల్సి వచ్చింది: కిషన్‌రెడ్డి

'నిజాం మంచి వాడని పాలకులు అంటున్నారు. అద్భుతమైన పాలన అందించి ఉంటే వందేమాతరం రామచంద్రరావు, భాగ్యరెడ్డి వర్మ, కొమరం భీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య వంటి ఎంతోమంది మహానుభావులు నిజాం అణచివేతకు వ్యతిరేకంగా ఎందుకు పోరాడాల్సి వచ్చింది?.. 'అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా నిజాంను కీర్తించిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### రజాకార్ల ఆగడాలను కప్పిపుచ్చే ప్రయత్నం: బండి

రాష్ట్రానికి చెందిన కొందరు నేతలు నిజాం గొప్పోడనే పరిస్థితి రావడం సిగ్గుచేటని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రంలో రజాకర్ల అఘాయిత్యాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

### జాతీయ జెండా ఆవిష్కరించిన ఉప రాష్ట్రపతి

తొలుత పోలీస్ అమరవీరుల స్మృతి స్థూపం వద్ద ఉప రాష్ట్రపతి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఎగురవేశారు. కేంద్ర బలగాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాగా కేంద్ర బలగాలకు సంబంధించిన 10 బృందాలు డప్పు, డోలు, కోలాటం, గుస్సాడి, శివసత్తులు, లంబాడీ, బతుకమ ?మ, పేరిణి శివతాండవం కళా, నృత్యరూపాల ప్రదర్శించాయి. ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు బేగంపేట ఎయిర్‌పోర్టులో పలువురు నేతలు, అధికారులు ఉప రాష్ట్రపతికి స్వాగతం పలికారు.

## 'మంత్రి పదవి కంటే పీసీసీ పదవే పెద్దది'

ఢిల్లీ : ఈ నెలాఖరుకు పార్టీ పదవులు, కార్పొరేషన్లు, డైరెక్టర్లు, డీసీసీ బ్యాంక్ చైర్మన్లు, డీసీసీ పదవులు భర్తీ చేస్తామని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో పలు విషయాలను పంచుకున్నారు మహేష్ కుమార్ గౌడ్. ఈ క్రమంలోనే తన మంత్రి పదవి గురించి కూడా కాస్త భిన్నంగా స్పందించారాయన. తనను ఎవరూ మంత్రి పదవి తీసుకోమని ఎవరూ అడగలేదని, అయినా మంత్రి పదవి కంటే పీసీసీ పదవే పెద్దదే అంటూ సరదాగా వ్యాఖ్యానించారు మహేష్‌గౌడ్. 'వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా నలుగురిని నియమిస్తాం. ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ, జనరల్ కేటగిరీలకే ప్రాధాన్యత. తెలంగాణ ఇంచార్జ్ ఎవరినేది అధిష్టానం నిర్ణయం. ఇచ్చిన హామీలు అమలు చేస్తాము....8 లక్షల కోట్లకు అప్పు కడుతున్నాం. కేటీఆర్ వాళ్ళ తాతలు ఇచ్చిన భూమి అంటున్నారు చూపెట్టండి. ప్రజా జీవితంలో వచ్చిన తర్వాత లెక్కలు అఫిడవిట్ లో చూపెట్టాలి. రాజకీయాలను వ్యాపారం చేస్తామంటే జనం అన్ని గమనిస్తున్నారు. అందరూ కూడా ప్రజా రాడార్‌లో ఉన్నారు. కాంగ్రెస్ దళితులను రాష్ట్ర పతులను,కేంద్రమంత్రులు చేసింది. ఇందిరాగాంధీ కోరుకున్నదే సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారు. దళితులకు భూములు ఇస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను స్వాగతిస్తున్నాం. కాంగ్రెస్ నేతల ప్రాపర్టీ ఉంటే బయట పెట్టండి.. చర్యలు ఉంటాయి. 2014 నుంచి 2025 వరకు భూ దోపిడి జరిగింది. 22ఏ కారణంగా ఎవరు ఇబ్బంది పడొద్దు అది పార్టీ పాలసీ' అని పేర్కొన్నారు.

## డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా

-మొదటిపేజీ తరువాయి

చేసింది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో లేదా పోస్టుద్వారా అర్హత ధ్రువీకరణపత్రాలు జతపరిచి ఫారం 8 సమర్పించాలని సీఈవో సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

ముఖ్యమైన తేదీలు ఇవే :

ఓట్ల నమోదుకు నోటిఫికేషన్ - సెప్టెంబర్ 28
పట్టభద్రుల ఓటరు దరఖాస్తుల స్వీకరణ - నవంబర్ 6 వరకు
ముసాయిదా ఓటరు జాబితా విడుదల - నవంబర్ 25
అభ్యంతరాల స్వీకరణ - నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు
పట్టభద్రుల తుది ఓటర్ల జాబితా విడుదల - డిసెంబర్ 30

### గ్రాడ్యుయేట్స్ ఎన్నికలపై కాంగ్రెస్ ఫోకస్

అధికార కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధమవుతోంది. తెలంగాణలోని రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి వచ్చే ఏడాది మార్చి నాటికి ఎన్నికలు జరగాల్సి ఉంది. హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్, వరంగల్--ఖమ్మం--నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎలక్షన్లు జరగాల్సి ఉంది. ప్రస్తుతం ఈ రెండు స్థానాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సురభి వాణీదేవి, తీన్మార్ మల్లన్నల పదవీకాలం 2027 మార్చి 29వ తేదీతో ముగియనుంది. అయితే ఎన్నికల ప్రక్రియకు ముందే గ్రాడ్యుయేట్ ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు తదితర ప్రక్రియలు మొదలు కావాల్సి ఉంటుంది. పట్టభద్రుల నియోజకవర్గాల ఓటర్ల జాబితా సవరణకు నవంబర్ 1 అర్హత తేదీగా ఎన్నికల సంఘం నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. 2023 డిసెంబర్‌లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత, ఈ ఎన్నికలు ప్రభుత్వ పాలనపై గ్రాడ్యుయేట్ల అభిప్రాయాన్ని ప్రతిబింబించే ఎన్నికలుగా మారే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా ఉద్యోగాలు, విద్య, నిరుద్యోగ సమస్య, ప్రభుత్వ నియామకాలు, యువతకు సంబంధించినటువంటి అంశాలు గ్రాడ్యుయేట్? ఎమ్మెల్సీ ఎన్నికల్లో కీలకంగా మారే అవకాశం ఉంది. దీంతో ఈ రెండు స్థానాలను హస్తం పార్టీ, ప్రభుత్వం రెండూ కూడా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఇప్పటి నుంచే అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించినట్లుగా ఆ పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నల్గొండ--ఖమ్మం--వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో గత ఎన్నికల సమీకరణాలు కీలకంగా మారాయి.

## ఫామ్ హౌస్‌లో సగానికిపైగా స్వాధీనం ఖాయం?

**మెదక్, హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో గత దశాబ్ద కాలంగా అత్యంత ఆసక్తికరమైన, అంతకుమించి రహస్యమైన కేంద్రం ఏదైనా ఉందంటే అది సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్. ప్రారంభంలో కొద్దిపాటి ఎకరాల విస్తీర్ణంలో, కేవలం రెండు అంతస్తుల సాధారణ గెస్ట్‌హౌస్‌తో మొదలైన ఈ వ్యవసాయ క్షేత్రం.. కాలక్రమేణా వేల మీటర్ల పొడవాటి ప్రహరీ గోడలు, పటిష్టమైన నిఘా వ్యవస్థ, అత్యాధునిక రాజభవన సముదాయాలతో ఒక అభేద్యమైన కోటలా రూపాంతరం చెందింది. పార్టీలో సీనియర్ మంత్రులు, ఎమ్మెల్యేలకు సైతం కేవలం ప్రవేశ ద్వారం వద్ద నిర్మించిన షెడ్డు వరకే అనుమతి ఉంటుంది. లోపల కనుచూపు మేరలో విస్తరించి ఉన్న ఆకుపచ్చని తోటలు, నిర్మాణాల లోగుట్టు సొంత పార్టీ శ్రేణులకు కూడా చిక్కేది కాదన్నది బహిరంగ సత్యం. పాలనా పగ్గాలు చేతిలో ఉన్నప్పుడు ఫామ్‌హౌస్ కేంద్రంగా సాగిన పాలన పై నిరంతరం ఎదురుదాడి చేసిన విపక్షాలకు, అది ఎప్పుడూ ఒక ఛేదించలేని రహస్య కేంద్రంగానే మిగిలిపోయింది. ఈ సుదీర్ఘ మిస్టరీకి తెరదించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా విచారణాస్త్రం సంధించడంతో ఎర్రవల్లి కోట చుట్టూ ఉన్న పొగమంచు వీడబోతోంది. కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం అసలు పరిమాణం ఎంత? అందులో కేసీఆర్ స్వయంగా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూమి ఎంత? కౌలు పేరిట చేజిక్కించుకున్నది ఎంత? బినామీల పేరిట చుట్టుపక్కల విస్తరించిన భూభాగం ఎంత? అన్న లెక్కలు తేల్చేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఫామ్‌హౌస్ పరిధి సుమారు 700 ఎకరాలకు పైగా విస్తరించి ఉందని, అందులోనే ఏకంగా 340 నుంచి 388 ఎకరాల మేర అసైన్డ్, ప్రభుత్వ భూమి కలిసిపోయి ఉందన్న రేవంత్ ఆరోపణలతో అధికార యంత్రాంగం సమగ్ర భూ సర్వేకు నడుం బిగించింది. జిల్లా కలెక్టర్, రెవెన్యూ విభాగాలకు 30 రోజుల స్పష్టమైన డెడ్‌లైన్ విధించడం ఈ విచారణ తీవ్రతను స్పష్టం చేస్తోంది. ఇది కేవలం ఒక రాజకీయ నాయకుడి ఆస్తిపాస్తుల పరిశీలన మాత్రమే కాదు. ల్యాండ్ సీలింగ్ చట్టం, ధరణి పోర్టల్ సమగ్రతపై జరుగుతున్న అతిపెద్ద న్యాయ-పరిపాలనా పరీక్ష. తెలంగాణ అగ్రికల్చర్ ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం ఒక కుటుంబ యూనిట్‌కు గరిష్ట పరిమితి ఉండగా, కేసీఆర్ కుటుంబం అధికారికంగానే దాదాపు 439 ఎకరాలను ఎలా కలిగి ఉందన్న సాంకేతిక చిక్కును కాంగ్రెస్ ప్రభుత్వం లేవనెత్తుతోంది. అంతేకాకుండా, గత ప్రభుత్వ హయాంలో ధరణి ద్వారా రికార్డులను నిషేధిత జాబితా నుంచి తొలగించారా? స్థానిక రైతుల వద్ద నుంచి తీసుకున్న భూములకు చట్టబద్ధమైన బదలాయింపులు జరిగాయా? లేక అధికార బలాన్ని అడ్డం పెట్టుకుని హద్దులు విస్తరించారా? అనే అంశాలపై డ్రోన్ సర్వేలు, పాత పహాణీల రికార్డులు పరిశీలిస్తే విస్తుపోయే వాస్తవాలు వెలుగుచూసే అవకాశముంది. ఒకవేళ విచారణలో ప్రభుత్వ, అసైన్డ్ భూముల ఆక్రమణ నిజమని తేలితే, వాటిని వెంటనే స్వాధీనం చేసుకుని దళిత, పేద వర్గాలకు పంచుతామన్న ప్రభుత్వ ప్రకటన బీఆర్ఎస్ అధినేతను ఆత్మరక్షణలోకి నెడుతుంది. ఇన్నాళ్లూ ప్రగతిశీల వ్యవసాయం , ఆధునిక సేద్యం పేరుతో ప్రచారం చేసుకున్న మోడల్ ఫామ్‌హౌస్ వెనుక అసలు కథ ఏమిటన్నది ఇప్పుడు అధికారిక డాక్యుమెంట్ల సాక్షిగా బట్టబయలు కానుంది. రేవంత్ ప్రభుత్వం వేసిన ఈ దూకుడు అడుగుతో, దశాబ్ద కాలంగా ఎవరికీ అంతుచిక్కని కేసీఆర్ ఫామ్‌హౌస్ రహస్యాలు ప్రజాక్షేత్రంలో బట్టబయలయ్యే ఘట్టం సమీపించినట్లే కనిపిస్తోంది.

## మోడీ జీవితంలో అరుదైన రికార్డ్స్

**న్యూఢిల్లీ :** సెప్టెంబర్ 17న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. వీటిలో మొదటిది ఢిల్లీతో సహా పలు రాష్ట్రాల్లో 'సేవా సంకల్ప అభియాన్' (సేవా సంకల్ప ఉద్యమం). ఈ సందర్భంగా రోడ్లు, మురుగునీటి పారుదల, విద్య, విద్యుత్ వంటి పలు ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు. అంతేకాకుండా ప్రధాని మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని, ఢిల్లీలోని 'దర్భవాయి మార్గం' (కర్తవ్య మార్గం) వెంబడి 1.25 లక్షల ఆశీర్వాద దీపాలను వెలిగించారుప్రధాని మోదీ రాజకీయ జీవితం విషయానికి వస్తే, ఆయన అక్టోబర్ 2001 నుండి మే 2014 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2014 నుండి భారతదేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 2014లో లోక్‌సభ ఎన్నికలలో గెలిచి ఆయన తొలిసారి ప్రధానమంత్రి అయ్యారు. ఈ పరంపర ఇప్పటికీ కొనసాగుతోంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి చెందిన కొన్ని ముఖ్యమైన రికార్డులు, విజయాలను పరిశీలిద్దాం.

వరుసగా అత్యధిక కాలం పనిచేసిన ఎన్నికైన ప్రధానమంత్రి రికార్డు: 2026 జూన్ 10న, ప్రధానమంత్రి మోదీ వరుసగా 4,399 రోజుల పాటు ప్రధానమంత్రిగా పనిచేసి, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 4,398 రోజుల రికార్డును అధిగమించారు. దీంతో ఆయన అత్యధిక కాలం పనిచేసిన ఎన్నికైన ప్రధానమంత్రి అయ్యారు.

ప్రభుత్వాధినేతగా సుదీర్ఘ పదవీకాలం: 7 అక్టోబర్ 2001న నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుండి ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానమంత్రిగా మొత్తం సుమారు 25 సంవత్సరాల పాటు ప్రభుత్వాధినేత పాత్రను పోషించారు. వరుసగా మూడు లోక్‌సభ ఎన్నికలలో విజయం: 2014 నుండి నరేంద్ర మోదీ వరుసగా మూడు సార్వత్రిక ఎన్నికలలో తన పార్టీ, కూటమికి నాయకత్వం వహించారు. ఈ ఎన్నికల తరువాత ఆయన వరుసగా మూడవసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. దీంతో లోక్‌సభలో ఆయనకు ఇది వరుసగా మూడవ విజయం. గుజరాత్‌కు అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన రికార్డు: నరేంద్ర మోదీ అక్టోబర్ 2001 నుండి మే 2014 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఈ కాలంలో, ఆయన నాయకత్వంలో బీజేపీ రాష్ట్రంలో వరుస ఎన్నికల విజయాలను సాధించింది. విదేశీ పురస్కారాల రికార్డు: ప్రధానమంత్రి మోదీ వివిధ దేశాల నుండి 30కి పైగా ప్రతిష్టాత్మక పురస్కారాలను అందుకున్నారు. విదేశాల నుండి ఒక భారత ప్రధానమంత్రికి లభించిన అత్యధిక విదేశీ పురస్కారాలు ఇవే. వీటిలో సియోల్ శాంతి బహుమతి, ఫిలిప్ కోట్లర్ ప్రెసిడెన్షియల్ అవార్డు, ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్ అవార్డు (ఆఫ్ఘనిస్తాన్ అత్యున్నత పౌర పురస్కారం), సౌదీ అరేబియా రెండవ అత్యున్నత పౌర పురస్కారం, ఈజిప్ట్ అత్యున్నత పౌర పురస్కారం వంటివి ఉన్నాయి.

# తెలంగాణ కృషితోనే ప్రజాపాలన

- ఘనంగా తెలంగాణ దినోత్సవం
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన, చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడేం వెంగళ్రావు,




సెప్టెంబర్ 17 (సీ కే న్యూస్) చేగుంట సమిష్టి కృషితోనే తెలంగాణ అభివృద్ధి సాధించవచ్చు అని చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడేం వెంగళ్ రావు అన్నారు. గురువారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రజా పాలన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడాతు . 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ, తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ లు మొజామిల్, స్టాలిన్ నర్సిములు, కుర్మ లక్ష్మి, ఆంజనేయులు, బల్ రెడ్డి, మొహమ్మద్ రఫీ, శ్రీధర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ 2008, 2024 ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ఉపాధ్యాయులు శివ రాముడు, గణేష్, శివశంకర్, ఆధ్వర్యం లో



సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :చిన్నంబావి మండలం లోని వివిధ గ్రామాలలో ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న నూతన డిఎస్సీ 2008, 2024 ఉపాధ్యాయ మిత్రులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎంఆర్సి చిన్నంబావి మండల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. చిన్నంబావి మండలంలో ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన అనతి కాలంలోనే విద్యార్థులకు చేరువై, వారి విద్యాభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తూ, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నాంది పలుకుతున్న నూతన ఉపాధ్యాయుల సేవలను అభినందిస్తూ ఈ సన్మాన కార్యక్రమాన్ని సోదర భావంతో నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు శివరాముడు, గణేషు, శివశంకర్, ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ కార్యక్రమాన్ని ఎంతో విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి ఆర్ రాజేందర్ రావు, ఎంపీడీవో సూర్య ఆదర్శ్ గౌడ్, ఎంపిఓ రామస్వామి, రమణమ్మ జిహెచ్ఎం, విజయవర్ధిని జిహెచ్ఎం, స్వామి ఎస్ ఏ పాల్గొని నూతన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందించారు. నూతన ఉపాధ్యాయులు చిన్నంబావి మండలంలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు, శక్తి యాప్ రద్దు,

పరీక్షలు రాయమంటున్న పాలిటెక్నిక్ విద్యార్థులు




సెప్టెంబర్ 17 సీ కే న్యూస్ చేగుంట :చేగుంట మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ ధర్నా, విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్ధకంగా మార్చేటటువంటి జీవో 97, శక్తి యాప్ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి,లేదా శుక్రవారం నుండి జరిగే మిడ్ టూ, ఒన్,పరీక్షలను బహిష్కరిస్తున్నామంటూ కళాశాల ప్రిన్సిపాల్ కు వినేతపత్రం అందజేసిన చేగుంట పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు గురువారం , కళాశాలలో నిరసన కార్యక్రమం నిర్వహించి, కళాశాలకు వినతిపత్రం అందజేశారు,ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ప్లకార్డులతో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ జీవో నెంబర్ 97 కారణంగా విద్యార్థుల విద్యా భవిష్యత్తు, ఉన్నత విద్యా అవకాశాలు, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే పరిస్థితి ఉందని.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దని,.విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి,జీవో నెంబర్ 97 రద్దు చేసే వరకు విద్యార్థులు పోరాటం కొనసాగుతుందని అప్పటివరకు ఎలాంటి పరీక్షలు రాయబోమని వారు తెల్చి చెప్పారు .

# కొప్పునూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో

- సిఎస్సి, కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభోత్సవం
- వనపర్తి జిల్లా డి సి ఓ రఘునందన్ రావు
- సొసైటీ చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి

సి కె న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు సహకార సంఘం ఆధ్వర్యంలో సిఎస్సి కమ్యూనిటీ సర్వీస్ సెంటర్ నూతన కార్యాలయాన్ని సీఈవో నాగరాజు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా సహకార సంఘం అధికారి రఘునందన్ రావు, కొప్పునూరు సొసైటీ చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బగ్గారి నరసింహారెడ్డి మాట్లాడుతూ చిన్నంబావి మండల కేంద్రంలో ఈ సిఎస్సి సెంటర్ ప్రారంభించడం ప్రజలకు ఎంతో సౌలభ్యకరంగా, ఉంటుందని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఎంతో సులువైన మార్గమని ఈ సందర్భంగా అన్నారు. చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో రైతులు మరియు ప్రజలు సిఎస్సి సెంటర్ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సర్వీస్ సెంటర్లో రైతులకు మరియు ప్రజలకు ఉపయోగపడే సేవలు రైతు సేవలు, ప్రభుత్వ సేవలు, ప్రభుత్వ ఆన్లైన్ సేవలు, భూమి మరియు రెవెన్యూ సేవలు, పీఎం కిసాన్ రిజిస్ట్రేషన్, పంటల భీమా, భూ సార పరీక్ష సేవలు, కిసాన్ క్రెడిట్ కార్డు సేవలు, వ్యవసాయానికి సంబంధించిన ఆన్లైన్ సేవలు, పాన్ కార్డు, పాస్ పోర్ట్, సిబిల్ రిపోర్టు, ఈ శ్రమ్ కార్డులు, పి.వి.సి.కార్డు సేవలు, డిజిటల్ పేమెంట్స్ / ఆన్లైన్ అప్లికేషన్స్, నగదు ఉపసంహరణ / నగదు బదిలీ సేవలు, విద్యుత్ బిల్లు చెల్లింపు సేవలు, మొబైల్/ డి.టి.హెచ్ రీచార్జ్, రైలు, బస్సు విమాన టిక్కెట్లు, ప్రింటింగ్, స్కానింగ్ మరియు ఇతర ఆన్ లైన్ సేవలు, ఆర్.ఓ.ఆర్ మరియు ఆన్లైన్ సేవలు, పహని, మ్యూటేషన్, భూమి కి సంబందించిన, ఇతర ఆన్లైన్ సేవలు మండలంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సహకార సంఘ అధికారి రఘునందన్ రావు, సూపర్ డేన్స్ రమేష్ బాబు, శ్రీనివాసులు, విజయ భాస్కర్ రెడ్డి, సీనియర్ ఇన్స్పెక్టర్ మహబూబ్ అలీ, సీఈవో నాగరాజు, సొసైటీ డైరెక్టర్ డేగ శేఖర్ యాదవ్, గుంటి వెంకటస్వామి, తిప్పల మద్దిలేటి, సొసైటీ సిబ్బంది వివిధ గ్రామాల ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# తెలంగాణ విమోచన పోరాట చరిత్రను భావితరాలకు చాటిచెప్పాలి

సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలి: మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి



సీకే న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా: వనపర్తి జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీజేపీ సీనియర్ నాయకులు బండారు కుమార్ స్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలో కొనసాగిందన్నారు. ప్రజల పోరాటం, సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ పోలో అనంతరం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని తెలిపారు. తెలంగాణ ప్రజల పోరాటం, అమరవీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చారిత్రక ఘటనలను రాజకీయ ప్రయోజనాలతో ముడిపెట్టకుండా, తెలంగాణ చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు అయ్యగారు ప్రభాకర్ రెడ్డి, సబిరెడ్డి, వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతూరి బుడ్డన్న, మెంటపల్లి పురుషోత్తం రెడ్డి, రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుజ్ఞా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, జిల్లా ఉపాధ్యక్షులు భాషెట్టి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి శివారెడ్డి, దాసరాజుల ప్రవీణ్, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, పట్టణ అధ్యక్షులు బత్తిని మధుసూదన్, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి సూగురు రాములు, విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు అరవింద్, వెంకటేష్ నాయక్, నవీన్, చిన్న రాయుడు, ఉందే కోటి, వెంకటేష్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజుపేటలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సికే న్యూస్ ప్రతినిధి రాజుపేట: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనుల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను గుర్తుచేస్తూ రాజుపేట గ్రామంలో పార్టీ నాయకులు, గిరిజనులు, గ్రామ ప్రజలు కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణలో గిరిజనుల సంక్షేమం కోసం గత ప్రభుత్వ హయాంలో పలు కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. 500కు పైగా జనాభా ఉన్న గిరిజన తండాలు, గూడేలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక పాలనకు అవకాశం కల్పించారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ అధికారిక పత్రాల్లో కూడా 500కు పైగా జనాభా ఉన్న అనేక గిరిజన నివాస ప్రాంతాలను కొత్త గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసినట్లు నమోదైంది. పాలేరు నియోజకవర్గంలో కందాళ ఉపేందర్ రెడ్డి సేవలు

పాలేరు నియోజకవర్గంలో గిరిజనుల సమస్యల పరిష్కారానికి మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సహకరించారని కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలిపారు. గిరిజన ఐకమత్యం కోసం భూమి సేకరణతో పాటు గిరిజన భవన్ నిర్మాణానికి సహకరించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో

బానోత్ మహేష్, బానోత్ దేశిరం, బానోత్ సెత్రం నాయక్, ధరావత్ రాంకోటి, కొర్ర మంగ్య నాయక్, ధరావత్ సాకు బాయి, బానోత్ మంగీలాల్, ప్రభాకర్ రెడ్డి, జానిమియా, రాములు, నరసింహచారి, జానీ,సైదులు, రాజుల వీరయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సుద్దవాగు తండాలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సి కె న్యూస్ ప్రతినిది:తిరుమలాయపాలెం మండలం సుద్దవాగు తండా గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చిత్రపటానికి ఘనంగా క్షీరాభిషేకం నిర్వహించారు..

సర్పంచ్ ఆర్మీ రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు కేసీఆర్ కృషిని ఘాటుగా కొనియాడారు...

గిరిజనులను గుర్తించి తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని, అది గిరిజన చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ నిర్ణయమని సర్పంచ్ ఆర్మీ రవి అన్నారు. గిరిజన రిజర్వేషన్ ను 6 శాతం నుండి 10 శాతానికి పెంచడం...

పాలేరు నియోజకవర్గంలో కందాళ ఉపేందర్ రెడ్డి నాయకత్వంలో గిరిజన అభివృద్ధికి విశేష కృషి జరిగిందని, రానున్న కాలంలో కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ కందాళ ఉపేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాషపోయిన వీరన్న పాల్గొని గతంలో చాలా ప్రభుత్వాలు వచ్చినాయి గిరిజనులకు ఎవరూ చేయని విధంగా 10 శాతం రిజర్వేషన్ కెసిఆర్ గారి ప్రభుత్వం గతంలో కల్పించడం అదృష్టం

గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ పుల్లూరు శ్రీను. వార్డ్ మెంబర్లు బానోతు కిషన్, బానోతు రమేష్ గంగా, బానోతు విజయలక్ష్మి, పచ్య నాయక్,బానోతు సెల హబ్లా, నాయక్,,

బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చంద్రు తండా మాజీ సర్పంచ్ మంచ నాయక్.. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సందీప్ రెడ్డి, ఎనేకుంటతండా బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బానోతు రవి, మోటపోతుల శ్రీనివాస్, మంగళబండ తండా అధ్యక్షులు నరేష్,ధరావత్ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు..

# చిన్నంబావిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

- బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ
- నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్‌రెడ్డి



సికె న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నంబావి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లా బీజేపీ జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు సంపత్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ విమోచన పోరాటంలో పాల్గొన్న యోధులను స్మరించుకున్నారు. అనంతరం దేశభక్తి నినాదాలు చేస్తూ జాతీయ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. తెలంగాణ విమోచన పోరాటంలో ఎందరో ఉద్యమకారులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను నేటి తరం గుర్తుంచు కోవాలని, దేశభక్తి భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గణేష్‌రెడ్డి, మండల కన్వీనర్ సంపత్‌కుమార్, మండల కో-కన్వీనర్ గోపి నాయుడు, మండల బీసీ మోర్చా అధ్యక్షులు జింకల కిరణ్ కుమార్, మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శి భగవాన్, ఓబిసి ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, డి.నారాయణ, కోళ్ల ఆంజనేయులుతో పాటు బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా చిన్నంబావి మండల కేంద్రంలో దేశభక్తి వాతావరణం నెలకొంది. చిన్నంబావిలో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న బీజేపీ నాయకులు,

# చిన్నమండవ గ్రామంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి .చింతకాని మండలం

చిన్నమండవ గ్రామంలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉప సర్పంచ్ తంగిరాల మాధవి మాట్లాడుతూ..తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం జరిగిన అనేక పోరాటాలను గుర్తుచేశారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు.. పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ మట్లాడుతు రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలన వైపు అడుగులు పడిన చారిత్రక సందర్భానికి గుర్తుగా నిలిచిందన్నారు. అందుకే తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను అధికారికంగా 'ప్రజా పాలన దినోత్సవం' గా నిర్వహిస్తోందన్నారు

1948 సెప్టెంబరు 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారని ఆ తర్వాత సెప్టెంబరు 17న నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన చేశారని ఈ విధంగా హైదరాబాద్ వాసులకు స్వాతంత్ర్యం వచ్చింది. హైదరాబాదు రాష్ట్రం ఏర్పడింది అందుకే సెప్టెంబరు 17ను ప్రజా పాలన దినోత్సవం దినోత్సవం నిర్వహించడం జరుగుతుంద అన్నారు .. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ, వార్డు మెంబర్స్ శ్యామకూరి రామారావు , పర్చ వెంకటరాములు సోంపోగు రమణమ్మ , గుండ్ల అనిల్ కుమార్, గుండ్ల భద్రమ్మ కాసిమాల కిరణ్, కాసిమాల సరిత పాల్గొన్నారు.

# ఏన్కూరు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక




**అధ్యక్షుడిగా ఇస్లావత్ నరసింహ, ప్రధాన కార్యదర్శిగా బానోతు రమేష్, కోశాధికారిగా ఎమ్మెస్ గోపాలరావు**

సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ:ఏన్కూరు సెప్టెంబర్ 17 2026: ఏన్కూరు ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ నెంబర్ 225/2025 కు సంబంధించి 2026-27 సంవత్సరం నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష పదవికి ఇస్లావత్ నరసింహ, ప్రధాన కార్యదర్శి పదవికి బానోతు రమేష్, కోశాధికారి పదవికి ఎమ్మెస్ గోపాలరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా ఎలుగోటి అశోక్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా భానోత్ గోపికృష్ణ, ప్రచార కార్యదర్శులుగా వినోద్ కుమార్, ధరావత్ రాము, కార్యవర్గ కార్యదర్శులుగా సాయి లక్ష్మణ్, గుగులోత్ మజీలాల్, గౌరవ సలహాదారులుగా బాలబత్తుల శివకుమార్, జాయింట్ సెక్రటరీగా కాటేపల్లి చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఐక్యతను కాపాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఏన్కూరు మండలంలోని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, ప్రజలకు మరియు అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తామని పేర్కొన్నారు.

ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సభ్యులందరి సహకారంతో ముందుకు సాగుతామని, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం సమష్టిగా పనిచేస్తామని నూతన కార్యవర్గం తెలిపింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు భావసింగ్, ఠాగూర్, గోపి తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

## పాము కాటు త్రుటిలో తప్పిన ప్రమాదం

సీకే న్యూస్ ప్రతినిధి ఇల్లందు. టేకులపల్లి మండలం కొప్పురాయి పంచాయతీ కొప్పురాయి గ్రామం లో గోగ్గల సౌజన్య అనే యువతి కి రాత్రి పాము కాటు కి గురైంది అప్రమత్తం ఐనా కుటుంబసభ్యులు హుటాహుటిన ముత్యాలంపాడు గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకెళ్ళేరు మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు తక్షణమే డాక్టర్ స్పందిచి మెరుగైన వైద్యం అందించారు



## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకల నిర్వహించిన గ్రామ సర్పంచ్ ఆళ్ల మణి .



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. సీతంపేట గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ ఆళ్ళ మణి - పానకాలరావులి .

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాల రమేష్, వార్డు మెంబర్ నారపోగు పెద్ద వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు,ప్రధానోపాధ్యాయులు,గ్రామ పెద్దలు బయ్యన శుభాస్, జక్కుల నాగేశ్వరావు,నలజాల హనుమంతరావు,నర్సింగుల భిక్షమయ్య మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారులి .

## గిరిజన రిజర్వేషన్ల పెంపు ఘనత కేసీఆర్‌దే




- **బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి**
- **కొత్తగూడలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**

సికె న్యూస్ సెప్టెంబర్ 17 మహబూబాబాద్ జిల్లా (ప్రతినిధి: దుర్గం మురళి తెలంగాణా లో గిరిజనులకు రిజర్వేషన్లను పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ బాబుతో కలిసి హాజరై మాట్లాడారుతెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని నాగజ్యోతి పేర్కొన్నారు. గిరిజనులకు విద్య, ఉద్యోగ రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుందని తెలిపారు. 2022 సెప్టెంబర్ 30న ఈ పెంపు అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వ పత్రాల్లోనూ నమోదైంది గిరిజనుల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఆమె అన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, విద్యా సదుపాయాల విస్తరణ, సాగుకు ప్రోత్సాహం వంటి చర్యలకు అప్పటి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని పేర్కొన్నారుగిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను గిరిజన సమాజం గుర్తు చేసుకుంటోందని నాగజ్యోతి అన్నారు. రిజర్వేషన్ల పెంపు నిర్ణయం వల్ల గిరిజన యువతకు విద్య, ఉద్యోగ రంగాల్లో అవకాశాలు పెరిగాయని తెలిపారు

**కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**

సమావేశం అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బడే నాగజ్యోతి కొత్తగూడ చౌరస్తాకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేస్తూ తమ అభిమానం, మద్దతును వ్యక్తం చేశారు.గిరిజనుల సంక్షేమానికి సంబంధించి గతంలో తీసుకున్న నిర్ణయాలను ప్రజలకు వివరించడంతో పాటు, గిరిజనులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని బీఆర్ఎస్ శ్రేణులకు నాగజ్యోతి సూచించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, యువతకు విద్యా--ఉద్యోగ అవకాశాలు, తండాల్లో మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై బీఆర్ఎస్ నిరంతరం ప్రజల తరఫున పోరాడుతుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తక్కలపల్లి రవీందర్రావు, కాసర్ల సాంబయ్య, తక్కలపల్లి దేవేందర్రావు, కున్సోత్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు



**సీకే న్యూస్: సెప్టెంబర్ 17: శేరిలింగంపల్లి నియోజకవర్గం, హాఫీజపేట్ డివిజన్....**

ఉక్కుమనిషి , భారత హోమ్ శాఖ మంత్రివర్యులు స్వర్గీయ శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి చొరవతోనే హైదరాబాద్ సంస్థానంకు విమోచనం లభించింది : కైతాపురం జితేందర్ బీజేపీ అధ్యక్షులు హాఫీజ్ పేట్ డివిజన్ హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో, హాఫీజ్ పేట్ గ్రామం చౌరస్తా బావర్చి హోటల్ వద్ద , జాతీయ జెండాను ఆవిష్కరించి, పోరాట యోధులను, వీరుల త్యాగాలను స్మరించుకోవడం జరిగింది,ఈ సందర్భంగా హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ.... నిజాం నిరంకుశ పాలనకు, రజాకార్ల దురాగతాలకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం, భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ దృఢ సంకల్పంతో చేపట్టిన చారిత్రాత్మక 'ఆపరేషన్ పోలో' చర్య ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానానికి విముక్తి లభించి, భారత యూనియన్లో విలీనమైంది, ప్రియతమ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో, కేంద్ర ప్రభుత్వం అధికారికంగా హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు,

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్ రావు , బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీశైలం కురుమ , హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్ , డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు శివాజీ , బీజేపీ నాయకులు మనోజ్ యాదవ్ , డివిజన్ బీజేపీ యువ మోర్చా అధ్యక్షులు మహేష్ గౌడ్, బీజేపీ నాయకులు కార్తీక్ , చందు , గోవింద్, రాకేష్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి కండువా వేసుకొచ్చాడని విద్యార్థిపై దాడి చేసిన పాఠశాల ఇంచార్జి...

- **తోటి విద్యార్థుల ఎదురుగా తనను హేళన చేశారని ఆరోపణ...**
- **హిందూ సంప్రదాయం పాటించడం విద్యార్థులకు నేరమా...**
- **పాఠశాలలో విద్యార్థుల సంస్కారం పై తప్పు పడుతున్న సంస్కార్ స్కూల్...**
- **విషయం తెలుసుకుని అక్కడికి వచ్చిన ఎబివిపి నాయకులపై ప్రిన్సిపాల్, ఇంచార్జి ఎదురు దాడి...**
- **గుర్తింపు లేని పాఠశాలగా గురించిన ఎంఈఓ...**
- **తక్షణమే పాఠశాలకు షోకాజ్ నోటీస్ జారీ...**




పెబ్బేరు మున్సిపాలిటీ సెప్టెంబర్/17( సి కే న్యూస్ )పెబ్బేరు పట్టణంలోని సంస్కార్ స్కూల్లో వినాయక చవితి సందర్భంగా విద్యార్థి కండువా వేసుకుని పాఠశాలకు వచ్చాడనే కారణంతో ఇంచార్జి మురళి రెడ్డి విద్యార్థిని కొట్టినట్లు పాఠశాల విద్యార్థి పేర్కొన్నారు.

విద్యార్థిపై చేయి చేసుకున్న ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేయగా ఇట్టి విషయం పై పాఠశాల ప్రిన్సిపాల్ వర్గీస్, ఇంచార్జి మురళి పాఠశాల విద్యార్థులు హిందూ సంప్రదాయం ప్రకారం కండువాలు ధరించి స్కూలుకు రావడం నేరమన్నట్టుగా భావించి విద్యార్థి సంఘాల నాయకుల పై ప్రతి దాడికి దిగడం జరిగింది. విద్యార్థిని కొట్టిన ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, పాఠశాల యాజమాన్యం వివరణ తెలియాల్సి ఉంది. విద్యార్థులపై ఎలాంటి శారీరక దాడులు జరగకుండా పాఠశాల యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. విషయం తెలుసుకున్న ఎంఈఓ తక్షణమే పాఠశాలను సందర్శించి గుర్తింపు లేనట్లుగా గుర్తించడంతో నోటీసులు జారీ చేయడం జరిగింది. పాఠశాలలో ఇలాంటి సమస్యలు పునరావృత్తం అయినట్లయితే యాజమాన్యంపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.

## గూడెం గ్రామానికి చెందిన పేద విద్యార్థిని ఎంబీబీఎస్ సీటు సాధించిన సలీమా

**గూడెం గ్రామ సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి**



సికే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి:చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన విద్యార్థి పింజరి సలీమ తండ్రి పింజరి పెద్ద ఖాసీం కూతురు నీట్ 2026 లో 421 మార్కులు సాధించి నోవ ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్స్ కాలేజీ హైదరాబాద్ నందు ఎంబీబీఎస్ సీటు సాధించడము జరిగింది. ఈ విద్యార్థిని గూడెం గ్రామ సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు అందరూ కలిసి శాలువతో సన్మానం చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మన గూడెం గ్రామానికి చెందిన పేద కుటుంబంలో పుట్టిన ఆడబిడ్డ పట్టుదలతో, స్వయం కృషితో ఎంబీబీఎస్ సీటు సాధించడము ఎంతో గర్వకారణం, అదే విధంగా మిగతా గ్రామంలోని విద్యార్థులకు ఆదర్శ ప్రాయం. ఇక ముందు కూడా గ్రామంలో సలీమ ను ఆదర్శంగా తీసుకొని మిగతా విద్యార్థులు కూడా ఉన్నత చదువులు చదవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి పార్టీ, బి ఆర్ ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు శాలువా కప్పి సత్కరించారు.

## చిన్నంబావి మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదిన వేడుకలు

- **నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారెడ్డి**



సి కె న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :చిన్నంబావి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని చిన్నంబావి మండల యువకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. దేశ ప్రధాని మోదీ దేశ అభివృద్ధికి చేస్తున్న కృషిని మరియు వికసిత్ భారత నిర్మాణంలో ప్రధాని నరేంద్ర మోదీ పాత్ర చాలా ముఖ్యదాయకం, ప్రధాని నరేంద్ర మోదీని స్ఫూర్తిదాయకంగా తీసుకొని యువత దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని కార్యక్రమంలో పాల్గొన్న యువకులు పిలుపునిచ్చారు. అనంతరం దేశ ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు గణేష్ రెడ్డి, కన్వీనర్ సంపత్ కుమార్, కో కన్వీనర్ గోపి నాయుడు, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు జింకల కిరణ్ కుమార్, మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శి భగవాన్, సీనియర్ నాయకులు డి నారాయణ, కోళ్ల అంజనేయులు బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ధర్మసాగర్ లో ఉన్న ఇన్‌స్పెక్టర్‌ను ఘనంగా సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు.

**సీకే న్యూస్ సెప్టెంబర్ 17 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ధర్మసాగర్ మండల పోలీస్ స్టేషన్‌కు నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అనుముల శ్రీనివాస్‌ను ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో నాయకులు నూతన ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా బొడ్డు దయాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు మాట్లాడుతూ, అనుముల శ్రీనివాస్ గతంలో ఇదే పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేశారని తెలిపారు. ఆ సమయంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు లా అండ్ ఆర్డర్ విషయంలో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు.

ప్రస్తుతం ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన గతంలో కంటే మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు అందించాలని, ప్రజల మన్ననలు, ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బొడ్డు శాంతి శాంతిసాగర్ మాదిగ, సింగారపు పవన్ మాదిగ, పొడిశెట్టి ప్రతాప్ మాదిగ, నక్క సుమన్ మాదిగ, పొడిశెట్టి సురేంద్ర మాదిగ, రామంచ ఏసు మాదిగ, మేక సృజన్ మాదిగ, సోంపల్లి అన్వేష్ మాదిగ, ఎండీ శంషొద్దీన్, మట్టెడ బాలు, గొల్లపల్లి అనిల్ మాదిగ, పుట్ట ప్రశాంత్ మాదిగ, పుట్ట దేవరాజు,పొడిశెట్టి సురేందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు సింగారపు దిలీప్ మాదిగ, సోంపల్లి ప్రవీణ్ మాదిగ, సోంపల్లి రాజేంద్ర మాదిగ, ఇమ్మడి ప్రమోద్ మాదిగ, బొక్క ప్రేమ్, బొడ్డు రాజు, బొడ్డు బన్నీ, నక్క ప్రవీణ్, పోలుమారి విజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ.





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 17.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామపంచాయతీ ఆవరణంలో జాతీయ పతాకాన్ని గ్రామ సర్పంచ్ జడిగే బుచ్చయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో విధులను సమర్థవంతంగా నిర్వహించిన బీఎల్ఓ ప్రేమలతను కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మామిడి సతిరెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. గ్రామాభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ షేక్ సైదులు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి పావని, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొని ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తిరుమలాపురంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ చాపలమడుగు వీరబాబు.**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తిరుమలాపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవ వేడుకలను గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లిలిచాపలమడుగు వీరబాబులి మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ వీరబాబు మాట్లాడుతూ... తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17వ తేదీకి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. నాటి స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం పోరాటం చేసి ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ, గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రజలందరూ ఐక్యంగా సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కొండపల్లి ఉమారాణి, డాక్టర్ సుప్రియ, ఏఎన్ఎం రాజ్యం, నర్స్ రేణుక, గోగుల నరసింహారావు, నాదెండ్ల శౌరి, బండి యాకోబు, బండి సైదులు, మడిపల్లి సైదులు, మడిపల్లి రామకృష్ణ, మరీదు రామ్ లక్ష్మణ్, చింతల రామకృష్ణ, రాములు, చాపలమడుగు జోగయ్య-మేరమ్మ , వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రామకృష్ణపురం జప్తవషెన-ాశీర్ వద్ద గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బందెల నాగార్జున, నరిసింశెట్టి శ్రీనివాసరావు, షేక్ కాసీం, గూనుగుంట్ల సత్యం గౌడ్, భూక్యా బాలాజీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి,నాయకులు సూరారెడ్డి, నెల్లూరి కోటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ నామాల శ్రీనివాసరావు, సూపర్వైజర్ ఉద్యోగులు శ్రీనివాస్ రెడ్డి, ఓబా నాయక్, పవన్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న పాదయాత్రకు 'బంజారా సేవా దళ్' మద్దతు

**సి కె న్యూస్ ప్రతినిది హైదరాబాద్:** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార యాత్రకు 'బంజారా సేవా దళ్' రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా సేవా దళ్ రాష్ట్ర నాయకులు నేరుగా మల్లన్న ని కలిసి సంఘీభావం ప్రకటించారు. అనంతరం మైదాన ప్రాంత గిరిజనులు (లంబాడీలు) ఎదుర్కొంటున్న పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

మైదాన ప్రాంత గిరిజనులకు జనాభా ప్రాతిపదికన తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని, రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కేటాయించాలని అన్నారు. అలాగే గ్రామ పంచాయతీలుగా మారిన తండాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి రెవెన్యూ గ్రామాలుగా గుర్తించాలని, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో మైదాన ప్రాంత గిరిజనుల హక్కులపై ప్రత్యేకంగా చర్చించి తీర్మానం చేయాలని కోరారు.

మైదాన ప్రాంత గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలోనూ, ప్రభుత్వం వద్ద కూడా గళమెత్తాలని మల్లన్నను కోరినట్లు బంజారా సేవా దళ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా దళ్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మధిర మున్సిపాలిటీలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**మధిర సెప్టెంబర్ 15(సికె న్యూస్)ప్రతినిధి.** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మధిర మున్సిపల్ కార్యాలయంలో ఈ రోజు ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మధిర మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి సామినేని సుజాత జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్య విలువలు, ప్రజా పాలన యొక్క ప్రాధాన్యతను గుర్తుచేసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోన ధని కుమార్ , మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ పాల్ , గౌరవ వార్డు కౌన్సిలర్లు, డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ విలీన దినోత్సవ సంబరాలు



**మధిర సెప్టెంబర్ 17(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్లో విలీనమై ప్రజాస్వామ్య పాలనకు నాంది పలికిందని తెలిపారు. అప్పటివరకు నిజాం పాలనలో కొనసాగిన హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో భాగం కావాలన్న ప్రజల ఆకాంక్ష, ప్రజా ఉద్యమాలు, జరిగిన చారిత్రక పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్ భారత యూనియన్లో విలీనమైందని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, ఆత్మగౌరవం కోసం ఎంతోమంది పోరాటాలు చేసి త్యాగాలు చేశారని, వారి త్యాగాల ఫలితంగానే ఈ చారిత్రక మార్పు సాధ్యమైందని అన్నారు. సెప్టెంబర్ 17 చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.అలాగే దశాబ్దాలుగా తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని, కాంగ్రెస్ అగ్రనేత శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కీలక నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువకూడదని, వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోనాధని కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కర్నాటి రామారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ సూరం శెట్టి నాగభూషణం, సీనియర్ నాయకులు సూరం శెట్టి కిషోర్, కౌన్సిలర్లు యన్నం కోటేశ్వరరావు, నకరికంటి రాజేశ్వరి, దారా నాగార్జున, సర్పంచ్ బట్ట అంజన్ బాబు, మువ్వా వెంకయ్య బాబు, చిలువేరు బుచ్చరామయ్య, రంగా శీను మరియు వివిధ హోదాలలోని మధిర మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మధిర బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో ఖమ్మం జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ మధిర నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు ముఖ్యఅతిథిగా ఘనంగా జరిగిన జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు



**మధిర సెప్టెంబర్ 17(సికె న్యూస్)ప్రతినిధి.** జాతీయ సమైక్యత దినోత్సవ సందర్భంగా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించిన లింగాల కమల్ రాజు ఈ సందర్భంగా కమల్ రాజు గారు మాట్లాడుతూ సెప్టెంబర్ 17, 1948 - తెలంగాణ సమాజం ప్రజాస్వామ్య పరిపాలనా దశకు పరివర్తన చెందిన రోజు, సువిశాల భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన చారిత్రక రోజు అని తెలియజేసి ప్రజలందరికీ 'జాతీయ సమైక్యతా దినోత్సవ' శు భాకాంక్షలు తెలియపరచినారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు చిత్తారు నాగేశ్వరరావు, బిక్కీ కృష్ణ ప్రసాద్, పల్లపోతు వెంకటేశ్వరరావు, అరిగే శ్రీనివాసరావు, రావూరి శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, మధిర మున్సిపాలిటీ 19వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ యన్నంశెట్టి వెంకట అప్పారావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, ఐలూరి ఉమామహేశ్వర్ రెడ్డి, సూర్యదేవర శ్రీనివాసరావు, కూన నరేందరరెడ్డి, బొగ్గుల వీరారెడ్డి, పరిశ శ్రీనివాసరావు, ఆళ్ల నాగబాబు, అబ్దుల్ ఖురేసి, చీదిరాల రాంబాబు, ముత్తవరపు ప్యారి, లంకె మల్ల నాగేశ్వరరావు వీరంశెట్టి సీతారామయ్య, కుర్ర రంజిత్, రంగిశెట్టి చిరంజీవి, ఏరువ నాగరాజు, మెట్టెల ప్రసాదు, చీమల పుల్లయ్య, నాగులవంచ రామారావు, కోట కోటేశ్వరరావు, షేక్ మదర్ సాహెబ్, షేక్ జాన్ సైదా, నీలం ప్రవీణ్, మల్లెల లింగయ్య, వేల్పుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య సమరయోధుడు నన్నక లచ్చయ్య దశదిన కర్మకు కాంగ్రెస్ నాయకుల హాజరు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** నరసింహపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు నన్నక లచ్చయ్య ఇటీవల మృతి చెందారు. ఆయన దశదిన కర్మ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్, మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి భాస్కర్, కొప్పుల గోవిందరావు, ఎస్.కె. అబ్దుల్ తదితరులు లచ్చయ్యకు నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నాయకులు ఆయన స్వాతంత్ర్య సమరయోధుడిగా అందించిన సేవలను, కాంగ్రెస్ పార్టీకి చేసిన కృషిని స్మరించుకున్నారు. కార్యక్రమంలో నెల్లూరి కోటేశ్వరరావు, సర్పంచ్ లోయ ఉపేందర్, బంజర నాగార్జున, ఆలస్యం బసవయ్య, కోటేశ్వరరావు, ఎస్.కె. కాసిం, అంబటి శాంతయ్య, శ్రీనివాసరావు, సైదేశ్వర్ రావు, బద్రి కాశి తదితరులు పాల్గొన్నారు.

## రాయనిగూడెం గ్రామపంచాయతీ తెలంగాణ విమోచన దినోత్సవం

**సర్పంచ్ గుండు రామంజిగౌడ్ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు**



**గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల పరిధిలో ఉన్న రాయినిగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల స్వేచ్ఛ ఆకాంక్షలు త్యాగాలు పోరాట స్ఫూర్తిని స్మరించుకునే పవిత్రమైన రోజే సెప్టెంబర్ 17 స్వేచ్ఛ కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో సమాజా అభివృద్ధి ప్రజాక్షేమం మానవత్వం కోసం ముందు సాగుదాం త్యాగాలన స్మరిద్దాం తెలంగాణ స్ఫూర్తిని కొనసాగిద్దాం

ఈ కార్యక్రమంలో కార్యదర్శి సునీత వైస్ ప్రెసిడెంట్ పిడమర్తి నాగరాజు వార్డు మెంబర్స్ అమరవరపు కరుణాకర్ అమరవరపు బాబు గుండు గురవయ్య అమరారపు పీటర్ అమరారపు రాజు కాంపాటి రాజు పిడమర్తి ఈశ్వరమ్మ గుండు ఉషారాణి హై స్కూల్ హెడ్మాస్టర్ నాగమణి స్మాల్ స్కూల్ హెడ్మాస్టర్ పద్మ పల్లె దవకన డాక్టర్ సుష్మి అంగన్వాడి టీచర్స్ ఆశా వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఏన్కూర్‌లో ఘనంగా బెంగళూరు అయ్యంగార్ బేకరి ప్రారంభం



సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు సెప్టెంబర్ 18 2026: మండల కేంద్రంలోని ఏన్కూర్--కొత్తగూడెం ప్రధాన రహదారిలోని కంభంపాటి శ్రీనివాసరావు కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎల్‌వీ బెంగళూరు అయ్యంగార్ బేకరి ప్రారంభోత్సవం గురువారం ఘనంగా జరిగింది. సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ సీహెచ్ శేషగిరిరావు, ఎస్సై సంధ్య ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి బేకరిని ప్రారంభించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులకు ముఖ్య అతిథులు శుభాకాంక్షలు తెలిపారు. నూతన బేకరి అందుబాటులోకి రావడంతో మండల ప్రజలకు వివిధ రకాల బేకరీ ఉత్పత్తులు స్థానికంగానే లభించనున్నాయని పేర్కొన్నారు. నాణ్యత, రుచి, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ వినియోగదారుల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు.

ప్రారంభోత్సవం సందర్భంగా బేకరిలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అతిథులు ఉత్పత్తులను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ లాలూ నాయక్, మాజీ ఎంపీటీసీ మేడ ధర్మారావు, బేకరి నిర్వాహకులు, స్థానిక వ్యాపారులు, ప్రజలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ని అవమానించేలా చేస్తున్న చర్యల పై తక్షణమే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి!



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.భారత రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారిని కించపరుస్తూ, హేళన చేస్తూ.. ఆయన బ్రతికి ఉంటే చంపేవాడిని అని అత్యంత దారుణమైన వ్యాఖ్యలు గతంలో చేసిన హమారా ప్రసాద్ అనే వ్యక్తి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం.అంబేద్కర్ కి వ్యతిరేకంగా అతను విడుదల చేస్తానంటున్న పుస్తకాన్ని తక్షణమే బ్యాన్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

(ఈ వ్యాఖ్యలకు నిరసనగా ఈరోజు నాగులవంచ అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర విద్యావంతులు, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 'రాస్తారోకో' మరియు బృహత్ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

సమాజంలో విద్వేషాన్ని పెంచుతున్న హమారా ప్రసాద్‌పై తక్షణమే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి.

అంబేద్కర్ కి వ్యతిరేకంగా విడుదల చేయాలని చూస్తున్న పుస్తకాన్ని వెంటనే నిలిపివేయాలి (బ్యాన్ చేయాలి).

మహనీయుల ఆశయాలను, రాజ్యాంగాన్ని అవమానించేలా ప్రగల్బాలు పలికే వ్యక్తులపై కఠినమైన చట్టాలు అమలు చేయాలి.

దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడిని అవమానిస్తే ఊరుకునేది లేదు అని ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో స్పష్టం చేస్తూ ఒకవేళ ఈ అంశం పై నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి హమారా ప్రసాద్ అనే వ్యక్తి పై చర్యలు తీసుకునే వరకు ఉరుకునే ప్రసక్తే లేదని నాయకులు ముక్త కంఠం తో పేర్కొన్నడం జరిగింది..! జై భీమ్! ఈ కార్యక్రమం లో సర్పంచ్ చాపలమడుగు వీరబాబు,తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు దర్శ బాలకృష్ణ, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగయ్య నారపోగు, స్వేరో మధిర నియోజకవర్గం అధ్యక్షులు సోంపోగు శ్యాం,మండల నాయకులు ఐతం ఆదినారాయణ, గాంధీనగర్ గ్రామ ఎతీజూం అధ్యక్షులు నారపోగు నాగేంద్ర బాబు,నాయకులు ముప్పిడి వెంకన్న మరియు అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

### సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలి -- సీపీఐ.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 17.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని నర్సాపురం, గోపరాజుపల్లి గ్రామాల్లో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.




ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ బొడిగ వెంకటయ్య, అండమ్మ, పాలకూర్ల శంకరయ్య, యాస సత్తిరెడ్డి, మారోజు సత్తయ్యల స్తూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ జెండాను ఆవిష్కరించి సాయుధ పోరాట యోధుల త్యాగాలను స్మరించుకున్నారు. సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎలగందుల అంజయ్య, మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ సాయుధ పోరాట స్ఫూర్తితో నేటి ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు.

నాడు గ్రామ కమిటీలు, దళాలు ఏర్పాటు చేసి వెట్టిచాకిరీ విముక్తి కోసం కమ్యూనిస్టులు ప్రజలను చైతన్యపరిచారని వారు పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అనేక మంది తమ ప్రాణాలను త్యాగం చేసి నైజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. ఈ పోరాట చరిత్రను వక్రీకరించకుండా వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

హిందూ, ముస్లిం ప్రజలు కలిసి నైజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడారని, షోయబుల్లాఖాన్, బందగి వంటి వారు కూడా ప్రాణత్యాగం చేశారని పేర్కొన్నారు.

1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడంలో తెలంగాణ సాయుధ పోరాటం కీలక పాత్ర పోషించిందని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు పోలేపాక యాదయ్య, గ్రామ శాఖ కార్యదర్శులు నార్కట్పల్లి మచ్చగిరి, సలిగంజి కృష్ణకుమార్, ఓర్సు స్వామి, యాస జనార్ధన్‌రెడ్డి, వడ్డేపల్లి లక్ష్మమ్మ, పాలకూర్ల దర్శన్, పాలకూర్ల అంజయ్య, సుమన్, అండాలు, పాలకూర్ల యాదయ్య, పాలకూర్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు

మధిర సెప్టెంబర్ 17(సికె న్యూస్)ప్రతినిధి. ఈరోజు మధిర బిజెపి టౌన్ అధ్యక్షుడు శివరాజ్ సుమంత్ మరియు రూరల్ మండల అధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన వేడుకలు నిర్వహించడం జరిగింది సందర్భంగా నాయకులు దక్కన్ సర్దార్ గా పేరుగాంచిన జమలాపురం కేశవరావు విగ్రహం కు పూలమాలవేసి అనంతరం జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ జాతికి స్వాతంత్రం వచ్చిన రోజు...

అజరామరమైన భారత స్వాతంత్ర సంగ్రామం లో అలుపెరుగని పోరాటం చేసిన పోరుగడ్డ ఈ తెలంగాణ వీరుల గడ్డ. దేశమంతా 1947 ఆగస్టు 15న స్వేచ్ఛ వాయువులు పిలుస్తూ స్వాతంత్ర దినోత్సవాన్ని సంబరంగా వేడుకలు చేసుకుంటూ జరుపుకుంటుంటే నేటి ఈ తెలంగాణ గడ్డ ఇంకా సాయుధ పోరాటంలోని గడపాల్సి వచ్చింది అనేది నేటి తరంలోని చాలామంది ప్రజలకు తెలియని పచ్చి నిజం. తెల్లోడు మన దేశాన్ని ముక్కలు ముక్కలుగా విభజించాలని కుయుక్తితో ఆనాడు 414 సంస్థానాలుగా ఉన్న దేశాన్ని 414గా ముక్కలుగా స్వాతంత్రం ప్రకటించి తమ కుటిల నీతిని మరోసారి నిరూపించుకున్నారు తెల్లదొరలు. ఆనాడు నిజాం కబంధహస్తాల్లో ఉన్న హైదరాబాద్ అంటే నేటి తెలంగాణ రాష్ట్రాన్ని భారత్లోనే విలీనం చేయాలని తెలంగాణ జాతి అంతా నడుము కట్టి చేయి చేయి కలిపి పోరాటం చేసిన రోజులు అలాగే ఆ పోరాటంలో వీర మరణం పొందిన యోధులకు నివాళులర్పించాలి.

నాటి తెలంగాణ సాయుధ పోరాటం అంటే స్వాతంత్ర పోరాటం ఘట్టాలలో తెలంగాణలో ఆంధ్రాకి సరిహద్దుగా ఉన్న



ఈ మధిర ప్రాంతం తన పోరాట పటిమతో ఖ్యాతి గడించింది. నాటి స్వాతంత్ర పోరాటంలో దక్కన్ సర్దార్ గా పేరుగాంచిన జమలాపురం కేశవరావు రావెళ్ల జానకి రామయ్య మల్లెం వెంకట రామారావు బొమ్మకంటి శంకర్రావు అటు చూస్తే దాశరథి రంగాచార్య అలాగే స్వామి రామతీర్థ లాంటి స్వాతంత్ర వీరులతోపాటు నల్లమల గిరిప్రసాద్ మంచికంటి రామకృష్ణారావు వాసిరెడ్డి సీతారామయ్య వంటి నాయకులు ఈ ప్రాంత ప్రజానీకాన్ని ముందుండి పోరాటానికి ఉసిగొల్పి స్వాతంత్రాన్ని సాధించారు. మధిర ప్రాంతంలో మిరియాల నారాయణగుప్త , మీనవోలు గంగాధర్ రావు, జమలాపురం కిషన్ రావు రామిశెట్టి రోశయ్య వంటి వారు ఎంతో ధైర్యంతో రజాకారుల ఆగడాలను అడ్డుకున్నారు. నాయకులను కొని ఆడారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిలువేరు సాంబశివరావు, గుండా చంద్రశేఖర్ రెడ్డి దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, పాపట్ల రమేష్, జిల్లా కార్యదర్శి, దోర్నాల రవీంద్ర, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం భవాని, మండల నాయకులు, పగిడిపల్లి కాశీ రావు ,బొడ్డు మాధవ సాయి, పరిమళ నాగరాజు, బొడ్డు రామకృష్ణ, చక్రవర్తిల, వరదరాజన్,తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూర్‌లో ఆశీర్వాద దీపాల వెలుగులు

### మోదీ ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కోసం బీజేపీ నాయకుల ప్రార్థనలు

సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు సెప్టెంబర్ 18 2026: ఏన్కూర్ మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో సేవా సంకల్ప కార్యక్రమంలో భాగంగా గురువారం ఆశీర్వాద దీపాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు దీపాలు వెలిగించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ప్రధాని మోదీ ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఇంటిలో ఆశీర్వాద దీపం వెలిగించాలని నాయకులు ప్రజలను కోరారు. సేవా సంకల్ప కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్, మండల ఉపాధ్యక్షుడు మోరబోయిన కృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్



వజెనేపల్లి దర్గయ్య, దేవిశెట్టి వెంకట కృష్ణారావు, గుగులోత్ రాములు, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి గిరిజనుల సమస్యలు

| సేవాలాల్ సేన ఖమ్మం జిల్లా నాయకుల వినతి

సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ:ఏన్కూరు సెప్టెంబర్ 18 2026: ఖమ్మం జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కులు, సంక్షేమ అంశాలను జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్లు సేవాలాల్ సేన జిల్లా నాయకులు తెలిపారు. ఈ మేరకు సేవాలాల్ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షుడు భుక్యా నరసింహ నాయక్, ప్రధాన కార్యదర్శి భుక్యా వినోద్ కుమార్ రాథోడ్ హైదరాబాద్‌లో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గిరిజనుల హక్కుల పరిరక్షణ తదితర అంశాలను వివరించారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు.

సేవాలాల్ సేన నూతన జిల్లా కమిటీ ఏర్పాటుపై జాతీయ



ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ అభినందనలు తెలిపారు. గిరిజనుల హక్కులు, సంక్షేమం కోసం సంఘటితంగా కృషి చేయాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమస్యలను గుర్తించి ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సేవాలాల్ సేన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లకావత్ దేవేందర్ నాయక్, భుక్యా సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యకర్త కీర్తి వెంకటేశం కుటుంబానికి ఆర్థిక సహాయం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 17.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని కేరళ సోమవారం గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త కీర్తి వెంకటేశం ఇటీవల మృతి చెందారు.

విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలిపారు.

అనంతరం కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బంధారపు లింగస్వామి, మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, మైసూర్ల రామ నర్సింగ్, పోలు నాగయ్య, గజ్జల అమరేందర్, మహేష్, బూత్ అధ్యక్షులు వెంకటరెడ్డి, నవీన్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, అంబరీష్ తదితరులు పాల్గొన్నారు.

## చింతకానిలో ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు.. తెలంగాణ విమోచన దినోత్సవం......

బీజేపీ మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో కార్యక్రమాలు.. జాతీయ జెండా ఆవిష్కరణ



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని, సెప్టెంబర్ 17: చింతకాని మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కొండా గోపి మాట్లాడుతూ దేశ సేవకే తన జీవితాన్ని అంకితం చేసి, భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశంగా నిలిపేందుకు నరేంద్ర మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. దేశమే తన ఇల్లుగా, భారత ప్రజలనే తన కుటుంబంగా భావిస్తూ దేశ అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని పేర్కొన్నారు. మోదీ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, మరింత కాలం దేశానికి సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు.అనంతరం చింతకాని మెయిన్ సెంటర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని, హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిజాం పాలన నుంచి విముక్తి కోసం తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటాన్ని నేటి తరానికి తెలియజేయాలని పేర్కొన్నారు. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడంలో అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు గోదా మంగయ్య, ఇమ్మడి సత్యనారాయణ, సీనియర్ నాయకులు కోరిపల్లి శ్రీను, కుందం అనంతరెడ్డి, కోయిని నరసింహారావు, చెన్నూరి నాగచారి, ఉపాధ్యక్షులు బక్క సత్యమూర్తి, కొండ వెంకన్న, ఓబీసీ నాయకులు వేముల ఎల్లయ్య, చింతల తాతారావు, బూత్ అధ్యక్షులు వలనుకొండ నరసింహారావు, రాయల వెంకటేశ్వర్లు, చింతాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూర్‌లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

విశ్వకర్మ పతాకావిష్కరణ.. మోటార్‌సైకిల్ ర్యాలీ

సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ

ఏన్కూరు సెప్టెంబర్ 18 2026: విశ్వకర్మ భగవానుడి జయంతిని పురస్కరించుకుని ఏన్కూర్ మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో సంఘం మండల అధ్యక్షుడు అత్తులూరి కోటాచారి విశ్వకర్మ పతాకాన్ని ఆవిష్కరించారు.

అనంతరం విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సృష్టికి రూపకల్పన చేసిన దైవశిల్పిగా విశ్వకర్మ భగవానుడిని ఆరాధిస్తామని తెలిపారు. ఆయన ఆశీస్సులతో విశ్వబ్రాహ్మణ కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఏన్కూర్ ప్రధాన సెంటర్‌లో మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



కార్యక్రమంలో సంఘం నాయకులు బాలాబత్తుల శివకుమార్, బండపల్లి బ్రహ్మాచారి, రుద్రాక్షల నాగాచారి, కృష్ణ, కృష్ణమాచారి, వెంకటాచారి, కోటాచారి, నాగేశ్వరరావు, వెంకట నరసయ్య, లింగాచారి, ప్రకాష్‌తో పాటు మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ




**,సికె.న్యూస్ ప్రతినిధి ఆదిలాబాదు:** అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ స్పష్టం చేశారు. గురువారం పట్టణంలోని గాయత్రి గార్డెన్‌లో నిర్వహించిన రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా కళ్ల అద్దాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా రెండో విడతలో భాగంగా 750 మంది లబ్ధిదారులకు రూ. 5 లక్షల చొప్పున ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే 6 వేలకు పైగా ఇళ్లు మంజూరయ్యాయని, అర్హత ఉండి ఏ ఒక్కరికీ పథకం మిస్సయినా, తక్షణమే పరిశీలించి మంజూరు పత్రం అందజేస్తామని భరోసానిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి అనేక సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేస్తున్నామని వెల్లడించారు. ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో భాగంగా రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు సైతం మంజుయ్యాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక పాలనకు నిదర్శనమన్నారు. ఆదిలాబాదు జిల్లా విమానాశ్రయం నిర్మాణంతో జిల్లా రూపురేఖలు మారనున్నాయని, జిల్లా మరింత ఆర్థిక అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ... జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి సంక్షేమ పథకాలు చేరేలా యంత్రాంగం పారదర్శకంగా పనిచేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో భాగంగా తొమ్మిది మండలాల పరిధిలో సుమారు 700 మందికి మంజూరు పత్రాలు అందజేస్తున్నామని, అలాగే స్లాబ్ రిప్లేస్‌మెంట్, మొదటి విడత పెండింగ్ బిల్లుల చెల్లింపులు సైతం ప్రక్రియల వారీగా పూర్తి చేస్తున్నామని వెల్లడించారు. జిల్లాలో ఆరోగ్య పాఠశాలల ద్వారా విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి అద్దాలు, సర్జరీలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు నిరంతరం శ్రమిస్తారని ఆయన భరోసానిచ్చారు.

ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ... సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా, నిజమైన నిరుపేదలకు, అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలని అన్నారు. ఇళ్లు లేని పేదవాళ్లను గుర్తించి, క్షేత్రస్థాయిలో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రభుత్వ పథకాలను అందించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను, విద్యార్థులకు కళ్ళ అద్దాలను ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యే, కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, ఎస్.రాజేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషా, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, పిడి హౌసింగ్ శంకర్, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, డిఈఓ మాధవి, ఆత్మ చైర్మన్ సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ రోహిత్, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు, సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



**సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్** గురువారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమర వీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు.

తెలంగాణ హాకీ అకాడమీకి ఎంపికైన 15 మంది జిల్లా క్రీడాకారులకు హాకీ స్టిక్ లను, 30 వేల నగదును ప్రభుత్వ సలహాదారుల చేతుల మీదుగా అందజేసి అభినందించారు.

ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఎమ్మెల్యే పాయల శంకర్, అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, ఎస్.రాజేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషా, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, అదనపు ఎస్పీ మౌనిక, ఏఎస్పీ రిత్విక్ సాయి కొట్టే, డిఎస్పీ జీవన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పొద్దుటూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్రం విమోచన దినోత్సవ వేడుకలు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం సందర్భంగా ప్రొద్దుటూరు గ్రామ రైతు వీధిక వద్ద జాతీయ జెండా ను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించిన చింతకాని మండల నూతన ఏవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ పుసులూరి సతీష్ కుమార్ నూతన ఏవో మాట్లాడుతూ అమరవీరుల త్యాగదనుల త్యాగాలను వారి సేవా దృక్పథాన్ని స్మరించుకుంటూ మనం ముందుకు సాగాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య గ్రామ ఉపసర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య గారు శ్రీ వేమూరి ప్రసాద్ శ్రీ పాపినేని రంగారావు శ్రీ గడ్డం శ్రీనివాసరావు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ,

- జెండా ఆవిష్కరించిన ఎంపీడీవో డాక్టర్ అరుంధతి,




**షాద్ నగర్ కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి,సెప్టెంబర్ 16:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం (సెప్టెంబర్ 17) అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్తూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జెండా పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండలంలోని అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడమే తెలంగాణ వీరులకు నిజమైన నివాళి



- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన రోజు
- తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించిన ప్రభుత్వం
- పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ

**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 17,,,,,** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని ప్రభుత్వం అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించింది. ఇందులో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అమర వీరుల స్తూపం, ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ వైస్ చైర్మన్ అందేమోహన్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ ఆర్డీవో సరిత, ఎంపీడీవో శ్రీకాంత్, తహసీల్దార్ నాగయ్యతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన యోధులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన రోజని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన పోరాటం, ప్రజాస్వామ్యం కోసం జరిగిన ఉద్యమాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. నిజాం సైనిక దళాలైన రజాకార్ల దాడులు, అణచివేతకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు యోధులు, కాంగ్రెస్ నాయకులు, సామాన్య ప్రజలు వివిధ రూపాల్లో పోరాటాలు సాగించారని తెలిపారు. ప్రజల పోరాటాలకు తోడు భారత ప్రభుత్వం చేపట్టిన ‘ఆపరేషన్ పోలో’ అనంతరం నిజాం పాలన ముగిసి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని పేర్కొన్నారు.

తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఎమ్మెల్యే శంకర్ పిలుపునిచ్చారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, సమానత్వం కోసం వారు చేసిన త్యాగాల స్ఫూర్తితో ప్రజల సంక్షేమం కోసం పనిచేయాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు.

తెలంగాణ చరిత్రను భావితరాలకు అందించడంతో పాటు, ప్రజాస్వామ్య విలువలు, జాతీయ సమైక్యతను మరింత బలోపేతం చేయాలని ఆయన అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ద్వారా పోరాట చరిత్రకు తగిన గౌరవం లభిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ కన్వీనర్ రఘు నాయక్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు వెంకట్ రాంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చల్ల శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ తుపాకుల శేఖర్,సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాయ్ కల్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు నల్ల మోని శ్రీధర్, కౌన్సిలర్లు అగ్గనూర్ విశాల విశ్వం,పెంటయ్య, రాజు నాయక్, బచ్చలి నరేష్, కొప్పునూర్ ప్రవీణ్, దిలీప్ కుమార్,జామల్ పూర్ సంతోషి బాయి ,మురళి మోహన్ అప్పి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం, ఎస్సీ విభాగం నేత జాంగారి రవి,నేతలు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు వావిలాల సుజీవన్, సయ్యద్ ఖదీర్ , సోలి పూర్ శ్రీశైలం గౌడ్, జేఏసీ నేతలు జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరణకర్, నక్క బాలరాజు,రాము, గోధ మాధవులు యాదవ్, ముబరక్, సాదక్, గోధా మదవులు, డాకం మనీష్,రవితేజ చిన్న,తంగేడ్ పల్లి శంకర్, జాంగారి జంగయ్య, మోహన్ నాయక్,నిరటి వాసు, మంగ అశోక్, జగదీష్, సుమన్ నాయక్, బీరప్ప,శేఖర్, కృష్ణ, మట్ట వెంకటేష్, రాజు పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయురాలుకు ఘన సన్మానం

**నారాయణ పేట జిల్లా, సెప్టెంబర్ 17, (సి కే న్యూస్):** దామరగిద్ద మండల పరిధిలోని ముస్తాపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక కావడంతో ఆ గ్రామ సర్పంచు సరస్వతి గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. భవిషత్తు లో మంచి విద్యను అందించి విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ లు అంజిలయ్య గౌడ్, రోషలాప్ప, మాజీ సర్పంచులు రంగయ్య గౌడ్, లాలప్ప,గోవిందు,శరణప్ప,ఉసెనప్ప తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి దశ నుంచే నిర్దిష్ట లక్ష్యాలు నిర్దేశించుకోవాలి:కలెక్టర్ రాజర్షిషా

- తిర్పెల్లి పాఠశాలలో ఘనంగా ‘హిందీ దివాస్’




**సికె.న్యూస్ ప్రతినిధిఆదిలాబాదు:** విద్యార్థులు మాతృభాషతో పాటు జాతీయ భాష హిందీపై పట్టు సాధిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో విస్తృత అవకాశాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. బుధవారం స్థానిక తిర్పెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ‘జాతీయ హిందీ దివాస్’ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసంగిస్తూ, విద్యార్థి దశ నుంచే నిర్దిష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకుని, వాటి సాధన దిశగా క్రమశిక్షణతో ముందడుగు వేయాలని, నేటి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే పాఠ్యపుస్తకాల జ్ఞానంతో పాటు భాషా పరిజ్ఞానం, సంభాషణ నైపుణ్యాలు ఎంతో అవసరమన్నారు. దేశంలో అత్యధికులు మాట్లాడే హిందీ భాషను నేర్చుకోవడం వల్ల ఇతర రాష్ట్రాల సంస్కృతి, జీవన విధానాలను సులభంగా అర్థం చేసుకోవచ్చాన్నారు. . ప్రభుత్వ పాఠశాలల్లోని వనరులను, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి” అని దిశానిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థులకు కలెక్టర్ నోట్‌బుక్కులు, విద్యా సామగ్రిని అందజేశారు. హిందీ దివస్ సందర్భంగా అంకితభావంతో పనిచేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులను, పులువురు ప్రముఖులను కలెక్టర్ శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎంఈవో సోమయ్య, జిల్లా గిరిజన క్రీడా శాఖ అధికారి పార్థసారధి, ప్రధానోపాధ్యాయులు లాచిరం, పట్టణ ప్రముఖులు బహిరంగ్ లాల్ అగర్వాల్, ప్రమోద్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## నన్నక లచ్చయ్య కు ఘన నివాళి.

- దిన దిశకార్యక్రమం లో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసిన ఎస్సై జి నరేష్ డ మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల నరసింహాపురం గ్రామం జిల్లాకాంగ్రెస్ పార్టి నాయకులు నన్నక శ్రీనివసరావు తండ్రి స్వాతంత్ర సమరయోధులు నన్నక లచ్చయ్య దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గున్ని నివాళి అర్పించిన , మత్కేపల్లి మర్కెట్ కమిటి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ూ× నరేష్ ,ూూ× లక్ష్మణ చౌదరి పోలిస్ సిబ్బంది ,వ్యాపారవేత నాగభూషణ్ రెడ్డి ,పాసంగులపాటి కొటేశ్వరరావు తదితరాలు పాల్గొని నివాళి అర్పించరు

## వీరుల త్యాగాలను స్మరించుకుందాం చరిత్రను గౌరవిద్దాం

- సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్
- పెంజర్లలో జాతీయ జెండా ఎగరేసిన సర్పంచ్ ఎర్రోళ్ల జగన్



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సీకే న్యూస్ సెప్టెంబర్ 17 :** వీరుల త్యాగాలను స్మరించుకుందాం చరిత్రను గౌరవిద్దామని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ విమోచన పోరాటంలో పాల్గొన్న పోరాటయోధులు, అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ విమోచన పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత,నిజాం పాలన రజాకార్ల అరాచకాలను ఎదుర్కొని ప్రజల స్వేచ్ఛ కోసం ఎంతోమంది పోరాటం చేసి తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాలను మనం ఎప్పటికీ మరచిపోకూడదు అని సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ,పంచాయతీ కార్యదర్శి గౌస్,ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి,మంద మాధవి,కే వేదంతా చారి,ఆర్ రాములు,కె మైబూజి,అర్బాస్,హెచ్ఎం రఘుపతి రెడ్డి,అంగన్వాడి టీచర్స్ కే జ్యోతి ఇంద్రమ్మ,ఆశ వర్కర్ కోళ్ల లక్ష్మి,దేశాల జైపాల్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్య అనుగ్రహంతోనే సమస్త శుభాలు

- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి
- తుక్యనాయక్ తండాలో గణపయ్య పూజ,మరియు అన్నవితరణ కార్యక్రమం
- హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**షాద్నగర్ నియోజకవర్గం నందిగామ సి.కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 17:**నందిగామ మండలం బండోనిగూడగ్రామపంచాయతీలోని తుక్యానాయక్ తండాలో వినాయక మండపంలో ఏర్పాటు చేసిన పూజ మరియు అన్న వితరణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమం పాల్గొని అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఏ శుభకార్యం తలపెట్టినా,ఏ నూతన పనిని ప్రారంభించినా అందరికంటే ముందుగా పూజలందుకునే ఆదిదేవుడువిఘ్నేశ్వరుడని,మన జీవితంలో ఎదురయ్యే ఎటువంటిఅడ్డంకులనైనాతొలగించి,విజయ తీరాలకు చేర్చే శక్తి గణనాథునికే ఉందని. బుద్ధికి, సిద్ధికి అధిపతి అయిన ఆ లంబోదరుని అనుగ్రహం ఉంటే కొండంత కష్టమైనా మంచులా కరిగిపోతుందని భక్తుల బలమైన నమ్మకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేగవాత్ రామునాయక్,చేగుర్ కంటెస్టెడ్ సర్పంచ్ బంటారం మల్లేష్ గౌడ్,నాయకులు బండ మల్లేష్,రవి నాయక్,రమేష్ నాయకులు,శంకర్,నవీన్,పాండు,నర్సిమా, కుమార్, శ్రీశైలం, శ్రీను,రవీందర్,వినోద్,మహేందర్,శ్రీశైలం, నవీన్,అశోక్,పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## లచ్చగూడెం కేజీబీవీ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం.

చింతకాని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆల్తాఫ్ ఆధ్వర్యంలో.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం లచ్చాగూడెంలోని కేజీబీవీ పాఠశాలలో ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది చిన్నపాటి అనారోగ్యాలు మరియు జ్వరాల కోసం పిల్లలను పరీక్షించడం జరిగింది. పరీక్షలు చేసి చికిత్స అందించబడింది.
పారిశుధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత గురించి ఆరోగ్య విద్య అందించబడింది. రుతు సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించబడింది మరియు హెచ్‌పివి (హ్రూ‌ఎ) టీకా వేయబడింది! ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. ప్రపంచ చరిత్రలో అదో మహత్తర పోరాటం...

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం.ప్రపంచ చరిత్రలో అదో మహత్తర పోరాటం..



**నారాయణ పేట జిల్లా, సెప్టెంబర్ 17, (సి కె న్యూస్):**తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలలో భాగంగా దామరగిద్ద మండల కేంద్రంలో జరిగిన సభలో సిపిఎం మద్దూర్ ఏరియా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ 1946 నుండి 1951 వరకు ఐదు సంవత్సరాల పాటు సాగిన తెలంగాణ సాయుద పోరాటం మొదట భూస్వాములు, దొరలు , జాగిర్దారులు, నైజాంతో జరిగిన పోరాటం తర్వాత యూనియన్ సైన్యాలతో కొనసాగిందని. అప్పటి హైదరాబాదు రాజ్యంలోని తెలంగాణ రైతాంగం తిరుగుబాటు చేశారు. కుల ,మత ,ప్రాంత, భాషలకతీతంగా భేదాలు లేకుండా ఆ పోరాటంలో భాగస్వాములయ్యారని గుర్తు చేశారు చాకలి ఐలమ్మ పోరాటంతో ఉద్యమం మొదలై, దొడ్డి కొమరయ్య అమరత్వంతో నైజాం ఏలుబడి ఎంతట రగడ రగులుకున్నది. దేశ్ ముఖ్ లు, జమీందారులు, జాగీర్దార్లు, భూస్వాములు ప్రజలపై తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించేవారు. వీరికి నైజం అండగా ఉన్నాడు. గ్రామాల్లో వీరి పెంపుడు కుక్కలు పటేలు, పట్వారిలు ప్రజలను పీల్చి పిప్పి చేసేవారు. రైతులు పెంచుకున్న కోడి,మేక,గీతన్న ఒడిసిన కల్లు,కుమ్మరి చేసిన కుండా, వడ్రంగి చేసిన తలుపు,పద్మశాలి బట్ట, కంసాలి కడియం, మేదరి అల్లిన బుట్ట, కమ్మరి మలిచిన కర్రు నాగలి అన్ని మొదట దొరగడికి ఉచితంగా చేరాల్సిందే. దొర ఇంట్లో బండోడు బట్టలు చాకలి ఉత్తగా ఉత్కాల్సిందే, మంగలి ఏమి ఆశించకుండానే గడ్డాలు గీయాల్సిందే,మాల, మాదిగ దొర దొడ్డి చావడిలో రెక్కలు అరగగా చాకిరి చేయాల్సిందే. పైగా పెళ్లయిన అమ్మాయిని మొదట దొరకాడికి పంపాల్సిన దీన,హీన బతుకులు. ఈ వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన సాయుద పోరాటం లో నాలుగు వేలమంది నెలకొరిగారు వీరి ప్రాణత్యాగం ఫలితంగా తెలంగాణలో పదిలక్షల ఎకరాల భూములు పేదలకు పంచారన్నారు. కానీ ఈ పోరాటానికి అస్సలు సంబంధం లేని బీజేపీ ఆర్ ఎస్ ఎస్ హిందూ ముస్లిం పోరాటం గా చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేసి తెలంగాణలో మతవిద్వేషాలకు ఆజ్యం పోస్తుందన్నారు తెలంగాణ సమాజం మత రాజకీయాల పట్ల అప్రమత్తం గా ఉండాలని గోపాల్ అన్నారు. మండలంలో సాయుధ పోరాట వారోత్సవాలు ఉడ్మలగిద్ద,ముస్తాపేట,లక్ష్మీపూర్,ఆశనపల్లి, తదితరగ్రామాల్లో జరిగాయి. ఇట్టి కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంజిలయ్య, నాయకులు జోషి,శివకుమార్, మండల కమిటీ సభ్యులు రామకృష్ణ,ప్రకాష్, విజయ్ బాబు,హన్మంతు,మొగులప్ప, షేర్ ఖాన్, నర్షిములు, సంజీవ్,మహేష్,దొబ్బలి భీంశప్ప,సాయిలు,వెంకటప్ప,మల్లేష్,రవి,భీంశప్ప,మదర్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచ కళాశాలలో వీడని వివాదం: విచారణాధికారిపై విద్యార్థుల తీవ్ర ఆగ్రహం!...

**ఆరోపణలు ఎదుర్కొంటున్న అధ్యాపకుడికి అధికారుల బాసట? న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున రాస్తారోకోకి పిలుపు ఇచ్చిన విద్యార్థులు!....**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివాదాస్పద ఇంగ్లీష్ అధ్యాపకుడి వ్యవహారం సంచలనంగా మారింది. సంబంధిత అధ్యాపకుడిపై విచారణ చేపట్టేందుకు వచ్చిన అధికారులు సైతం ఆయనకే కొమ్ముకాస్తున్నారని, కళాశాలకు సరైన న్యాయం జరగడం లేదని విద్యార్థులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. పరీక్షల సమయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇంగ్లీష్ అధ్యాపకుడు లీగల్ అడ్వైజర్ల సహాయంతో, ఫోన్ ద్వారా సమాధానాలు తెలుసుకుంటూ పరీక్ష రాసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ అక్రమాలకు అధికారులే ప్రత్యక్షంగా సహకరించడం దారుణమని విద్యార్థులు ఆరోపించారు.

?కలెక్టర్‌కు విన్నవించినా దక్కని ఫలితం...

అధ్యాపకుడి అక్రమాలు, అధికారుల తీరుపై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో త్వరలోనే డిప్యూటీ సీఎం,మధిర నియోజకవర్గ ప్రజాప్రతినిధి భట్టి విక్రమార్క దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లేందుకు విద్యార్థులు సిద్ధమవుతున్నారు.

?క్షేత్రస్థాయిలో ప్రత్యేక విచారణ – అధికారి..

ఆర్జేడీ ఆదేశాల మేరకు ప్రత్యేక విచారణాధికారి గురువారం నాగులవంచ కళాశాలలో క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. వివాదాస్పద అధ్యాపకుడు వీరాంజనేయులు అంశంపై విద్యార్థులు, కళాశాల సిబ్బంది, ప్రిన్సిపాల్ నుంచి వివరాలు సేకరించి పూర్తి నివేదిక సిద్ధం చేశారు. విచారణ సమయంలో లీగల్ అడ్వైజర్‌ను అనుమతించడంపై మొదట కొంత స్పష్టత లేదని, ఆర్జేడీ నిబంధనల ప్రకారం వారే సమకూర్చుకోవాలని భావించినప్పటికీ, చట్టపరమైన అనుమతులు ఉండటంతో లీగల్ అడ్వైజర్‌తో కూడిన వాంగ్మూలాన్నే స్వీకరించినట్లు విచారణాధికారి తెలిపారు."నేను ఏ ఒక్కరికీ కొమ్ముకాయను. కేవలం మౌఖిక వాంగ్మూలాలకు తావులేకుండా విద్యార్థులు, సిబ్బంది ఇచ్చిన లిఖితపూర్వక సమాచారాన్ని, విచారణలో వెలుగుచూసిన వాస్తవాలనే యథాతథంగా తుది నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు అందజేస్తాను" అని విచారణాధికారి స్పష్టం చేశారు. ఈ వివాదం కారణంగా తమ విద్యాబోధన తీవ్రంగా దెబ్బతింటోందని విద్యార్థులు వాపోతున్నారు. వివాదాస్పద అధ్యాపకుడిని వెంటనే కళాశాల నుండి తొలగించి, ఆయన స్థానంలో అనుభవజ్ఞుడైన మంచి ఇంగ్లీష్ అధ్యాపకుడిని నియమించాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున రాస్తారోకో కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.



## పాంచ జన్య సంకల్ప సభను విజయవంతం చేయాలి



ఈ నెల 20న కొడంగల్ నియోజకవర్గం కోస్గిలో భారీ బహిరంగ సభ

**నారాయణపేట జిల్లా, సెప్టెంబర్ 17,(సి కే న్యూస్):** తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పార్టీ రాష్ట్ర నాయకులు, గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి గంగొళ్ల రంజిత్ కుమార్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు, నారాయణపేట నియోజకవర్గ ఇన్‌చార్జి గవినొళ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సభకు పార్టీ అధ్యక్షురాలు కవిత అక్క ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ ప్రజలకు పార్టీ సిద్ధాంతాలు, ఆలోచనలు, భవిష్యత్ కార్యాచరణను వివరించనున్నట్లు వారు తెలిపారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉద్యోగ--ఉపాధి కల్పన, రైతు సంక్షేమం, సామాజిక న్యాయం తదితర అంశాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ పాంచ జన్య సంకల్ప సభ నిర్వహిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని, పార్టీ అధ్యక్షురాలు కవిత అక్కను ముఖ్యమంత్రి చేసే లక్ష్యంతో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.
ఈ సభకు నారాయణపేట జిల్లా ప్రజలు, కొడంగల్ నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని గంగొళ్ల రంజిత్ కుమార్, గవినొళ్ల శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చిబాబు, పల్లెబండ నర్సిములు, దామరగిద్ద మండల పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ కాందేనపల్లి జి. శ్రీనివాస్ గౌడ్, మొగలమడక అనిల్ కుమార్, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## రుణాల మంజూరులో బ్యాంకర్లు చొరవ చూపాలి



జిల్లా కలెక్టర్ సీహెచ్. ప్రియాంక.

**నారాయణ పేట జిల్లా, సెప్టెంబర్ 17,(సి కె న్యూస్):**అర్హులైన రైతులు, విద్యార్థులు, ఎంఎస్ఎంఈ యూనిట్లు, స్వయం సహాయక సంఘాలు, స్వయం ఉపాధి లబ్ధిదారులకు రుణాల మంజూరులో బ్యాంకర్లు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు.
గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డీసీసీ (డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ) సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని బ్యాంకుల ద్వారా వివిధ రంగాలకు మంజూరు చేసిన రుణాలు, వాటి పురోగతిని కలెక్టర్ సమీక్షించారు.
వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, విద్య, స్వయం సహాయక సంఘాలు, స్వయం ఉపాధి తదితర రంగాలకు, వివిధ ప్రభుత్వ పథకాల కింద మంజూరు చేసిన రుణాలను కేటగిరీల వారీగా సమీక్షించారు. రుణాల మంజూరులో సిబిల్ స్కోర్‌ను ఒక ప్రమాణంగా పరిగణించినప్పటికీ, అర్హత కలిగిన లబ్ధిదారులు రుణాల కోసం ఇబ్బందులు ఎదుర్కోకుండా బ్యాంకర్లు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.
జిల్లాలోని కొన్ని బ్యాంకులు వివిధ ప్రభుత్వ పథకాల కింద రుణాల మంజూరులో వెనుకబడి ఉన్నాయని, అలాంటి బ్యాంకులు తమ పనితీరును మెరుగుపరుచుకొని నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఆర్థికాభివృద్ధికి బ్యాంకులు భాగస్వాములుగా వ్యవహరిస్తూ వ్యవసాయం, స్వయం ఉపాధి, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు తదితర రంగాలకు విస్తృతంగా రుణాలు అందించాలని కోరారు.
ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, ప్రధానమంత్రి ముద్ర యోజన తదితర ప్రభుత్వ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు నిర్ణీత గడువులోగా రుణాలు మంజూరు చేయాలని, తద్వారా జిల్లాలో ఉపాధి అవకాశాలు, ఆర్థిక కార్యకలాపాలు పెంపొందేందుకు బ్యాంకులు తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ బ్యాంకర్లను కోరారు.

**వార్షిక ప్రణాళిక పురోగతి**

2026--27 వార్షిక ప్రణాళికలో భాగంగా జూన్ 2026తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి మొత్తం రూ.4,524.76 కోట్ల బడ్జెట్ లక్ష్యానికి గాను రూ.1,815.91 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు సమావేశంలో వెల్లడించారు. ఇది వార్షిక ప్రణాళికలో 40.13 శాతం పురోగతిగా నమోదైంది.
ఎంఎస్ఎంఈ విభాగానికి సంబంధించి రూ.324.80 కోట్ల బడ్జెట్ లక్ష్యానికి గాను రూ.108.67 కోట్ల రుణాలు మంజూరు చేయగా, ఇది వార్షిక బడ్జెట్‌లో 33.46 శాతంగా నమోదైంది.
అదేవిధంగా మొత్తం ప్రాధాన్యతా రంగానికి రూ.4,101.55 కోట్ల బడ్జెట్ కేటాయించగా, రూ.810.81 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇది వార్షిక బడ్జెట్‌లో 19.77 శాతం పురోగతిగా నమోదైంది.
సమావేశానికి జిల్లా కలెక్టర్ సీహెచ్. ప్రియాంక చైర్మన్‌గా, లీడ్ బ్యాంక్ మేనేజర్ సురేష్ ఆత్రేయ కన్వీనర్‌గా వ్యవహరించారు. ఈ సమావేశంలో ఆర్బీఐ ఎల్‌డీఓ శ్రీకాంత్, ఎస్‌బీఐ ఏజీఎం ఫఫిర్, నాబార్డ్ డీడీఎం మహేందర్, యూబీఐ నుంచి టి. రాజేష్, డీఆర్‌డీఏ అధికారి వెంకట్ రాములు, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్, జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి అబ్దుల్ ఖలీల్, వివిధ బ్యాంకుల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం నాణ్యతలో లోపం ఉండరాదు

- మధ్యాహ్న భోజన నాణ్యతపై సర్పంచ్ ఆరా
- బియ్యం నాణ్యత బాగోలేదని ఏజెన్సీ నిర్వాహకుల వెల్లడి
- నాణ్యత లేని బియ్యాన్ని వెంటనే వెనక్కి పంపాలని సూచన
- 350 మంది విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడమే లక్ష్యం
- పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై.నర్సింహులు

**సికె న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి, సెప్టెంబర్ 17:**విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో రాజీ ఉండకూడదని పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై.నర్సింహులు అన్నారు. గురువారం
పెద్దేముల్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాలకు చేరుకున్న సర్పంచ్ విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి భోజనం నాణ్యత, రుచిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.
అనంతరం మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులతో సర్పంచ్ మాట్లాడగా.. ఈసారి విద్యార్థుల కోసం సరఫరా చేసిన బియ్యం నాణ్యతగా లేదని వారు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే సర్పంచ్ ఎంఈఓను పిలిపించి గోదాం నిర్వాహకులతో ఫోన్‌లో మాట్లాడించారు. నాణ్యత లేని బియ్యాన్ని వెంటనే వెనక్కి పంపించి, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా కొత్త బియ్యాన్ని త్వరితగతిన పాఠశాలకు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంఈఓను కోరారు. ఈ విషయంపై ఎంఈఓ గోదాం నిర్వాహకులతో మాట్లాడగా.. నాణ్యత లేని బియ్యాన్ని రిటర్న్ తీసుకుని, వెంటనే కొత్త బియ్యాన్ని పాఠశాలకు పంపిస్తామని వారు హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై. నర్సింహులు మాట్లాడుతూ...
విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని సూచించారు. నాణ్యత లేని బియ్యం సరఫరా అయిన విషయం తన దృష్టికి రావడంతో వెంటనే ఎంఈఓతో మాట్లాడి గోదాం నిర్వాహకులకు సమాచారం అందించినట్లు తెలిపారు. బియ్యాన్ని వెంటనే వెనక్కి పంపించి, నాణ్యమైన కొత్త బియ్యాన్ని పాఠశాలకు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యేలా నిరంతరం పర్యవేక్షిస్తామని సర్పంచ్ తెలిపారు. గురువారం పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి మొత్తం 350 మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా అధికారులు, నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ తనిఖీలో పాఠశాల జీహెచ్ఎం సునీత, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

